TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

న్యాయమిత్ర న్యూస్
నమస్తే భారత్
NAMASTHE BHARAT TELUGU DAILY
- ఎడిటర్ డెస్క్

మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 65 ఆదివారం, మార్చి 29, 2026, పేజీలు - 08 వెల : 4/-

# మూసీ ప్రక్షాళనకు అడ్డుపడితే శివతాండవమే

- ఓంకారేశ్వర ఆలయానికి భూమి పూజ చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- మూసీ నది గొప్ప పర్యాటక కేంద్రంగా మారబోతోందన్న ముఖ్యమంత్రి
- మూసీ ఒడ్డున మసీదు, చర్చి, గురుద్వారా నిర్మిస్తామని వెల్లడి




**హైదరాబాద్ :** ఓట్లు, నోట్ల కోసం మూసీ నదిని అభివృద్ధి చేయడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బాధ్యతగా పవిత్రంగా మూసీ నది అభివృద్ధికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఈశ్వరుడి ఆశీర్వాదంతోనే మూసీనది ప్రక్షాళన చేస్తున్నట్లు తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు ఎవరైనా అడ్డుకుంటే శివతాండవం తప్పదని సీఎం హెచ్చరించారు. మూసీ నది అభివృద్ధిలో భాగంగా మంచిరేవుల వద్ద రూ.700 కోట్లతో ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మూసీ నది ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు తామంతా శివదీక్ష చేపట్టామని సీఎం పేర్కొన్నారు. ఓంకారేశ్వర ఆలయానికి శంకుస్థాపన : మూసీ నది పునరుజ్జీవనంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో అడుగు ముందుకేస్తోంది. గండిపేట మండలం మంచిరేవుల వద్ద చారిత్రక వీరభద్ర మచిలేశ్వర ఆలయం వద్ద నూతనంగా నిర్మించనున్న ఓంకారేశ్వర ఆలయానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కుటుంబసమేతంగా వీరభద్ర మచిలేశ్వర ఆలయానికి చేరుకున్న రేవంత్ రెడ్డికి వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అక్కడి గోశాలలో గోపూజ నిర్వహించి చేవెళ్ల మండలం ఎన్కేపల్లి వద్ద హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో నిర్మించనున్న అధునాతన గోశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అక్కడి నుంచి మచిలేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కతో కలిసి వేదమంత్రోచ్చరణలు మారుమోగుతుండగా ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి భూమి పూజచేశారు. సుమారు రూ.700 తో 8 ఎకరాల్లో రామప్ప ఆలయం తరహాలో నిర్మించనున్న ఓంకారేశ్వ ఆలయ నిర్మాణ శిలఫలకాన్ని సీఎం ఆవిష్కరించారు. మూసీనదిని అభివృద్ధి చేసి తీరుతాం : మూసీ అభివృద్ధి ఈశ్వరుడి ఆశ్వీరాదంతో జరుగుతుందని, పునరుద్దరించే అవకాశం తమ ప్రభుత్వానికి దక్కడం దైవ నిర్ణయమని సీఎం పేర్కొన్నారు. గత ప్రభుత్వాల్లో ఎంతో మంది మూసీ నదిని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిం చినా సాకారం చేయలేకపోయారన్నారు. ఎన్ని విమర్శలు, ఆరోపణలు ఎదురైనా మూసీ నదిని అభివృద్ధి చేసితీరుతామని పునరుద్ఘాటించారు. నదీ ధులంతా అభివృద్ధి కోరుకుంటున్నారని, రాజకీయ ప్రయోజనాల కోసం ఎవరైనా మూసీ నది ప్రాజెక్టు పనులను అడ్డుకుంటే శివతాండవం చేస్తామని హెచ్చరించారు. మూసీ నది పనులు చేపట్టడం నిత్యవసరాల కంటే అత్యవసరమని పేర్కొన్న రేవంత్ రెడ్డి ప్రకృతి తప్పిదాలతో దిల్లీ లాంటి నగరాలు కాలుష్యం భారినపడ్డాయని, మానవ తప్పిదాలతో మూసీనది వల్ల నల్గొండ జిల్లా ప్రజలు నరకం అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "మానవ తప్పిదాలకు పాల్పడటం వల్ల గొప్ప చరిత్ర గల హైదరాబాద్ నగరం కనుమరుగయ్యే పరిస్థితి దాపురించింది. మూసీని ప్రక్షాళన చేయడం ద్వారా ఆ పరివాహక ప్రాంతంలో ప్రజలకు రైతులకు ఒక అద్భుతమైన పర్యాటక, వ్యాపార, ధ్యానమందిరంగా అభివృద్ధి చేయాలని, 1400 వందల ఏళ్ల చరిత్ర గల ప్రాంతాన్ని పునరుద్ధరించాలని మొట్టమొదట గండిపేట ప్రాంతంలో మూసీ ప్రక్షాళనకు సంబంధించి ఈశ్వరుడి ఆశీర్వాదంతో ఈ కార్యక్రమాన్ని మా ప్రభుత్వం చేపట్టింది. అన్ని అడ్డంకులను ఈశ్వరుడే తొలగిస్తాడు. ఎవరైనా దీనికి ఛం చేసిన పెడర్థాలు అంటగట్టినా రాష్ట్ర ప్రభుత్వం శివతాండవం చేస్తుందని చెప్పదలుచుకున్నా"– రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

## కాళేశ్వరం పాపం కేసీఆర్‌దే



హైదరాబాద్, మార్చి 28: కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి తెలంగాణ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారశైలి, కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యం, కవిత కొత్త పార్టీ, తాజా రాజకీయ పరిణామాల పై బండి సంజయ్ తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు కేసీఆర్ అతిపెద్ద ఇంజనీర్. టోపి పెట్టుకొని ప్రాజెక్టును డిజైన్ చేసింది ఆయనే. ఈ ప్రాజెక్టు కుంగిపోవడానికి, ప్రజా ధనం వృథా కావడానికి కేసీఆర్ నిర్ణయాలే కారణం. ప్రజలు ప్రతి విషయాన్నీ గమనించి సరైన నిర్ణయం తీసుకుంటున్నారు' అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవడంలో అధికార ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'సీఎం రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాష తెలంగాణ సమాజం తలదించుకునేలా ఉంది. ప్రజలు సైతం ఆయన భాషపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి మరీ దిగజారిపోయి.. ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఆయన వ్యవహార శైలి మార్చుకుంటే మంచిది' అని అన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ పెడతారనే ప్రచారంపై బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ..'తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు ఇది సంకేతం. ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయ పార్టీ స్థాపించే హక్కు కలిగి ఉంటారు. అది వారి వ్యక్తిగత, రాజకీయ స్వేచ్ఛకు సంబంధించింది. కవిత కొత్త పార్టీ పెట్టాలనే ఆలోచనను స్వాగతిస్తున్నాం' అని అన్నారు.


## పశ్చిమాసియా ఉద్రిక్తతలను భారత్ పూర్తి శక్తితో ఎదుర్కొంటోంది



**ఉత్తర్‌ప్రదేశ్ :** పశ్చిమాసియా ఉద్రిక్తతల వల్ల ప్రపంచం ఆందోళన చెందుతున్న తరుణంలో, భారత్ మాత్రం ఆ సంక్షోభాన్ని పూర్తి శక్తితో ఎదుర్కొంటోందని ప్రధాని మోదీ తెలిపారు. నిత్యావసరాల కొరత వల్ల ప్రపంచమంతా ఆందోళన చెందుతున్నా, ఆ భారం సామాన్య కుటుంబాలతోపాటు రైతులపై పడకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఈ మేరకు నోయిడా ఫేజ్?-1 విమానాశ్రయాన్ని శనివారం ప్రారంభించిన మోదీ, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఆ కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కూడా పాల్గొన్నారు.

డబుల్– ఇంజిన్ విధానం ద్వారా ఇది సాధ్యం!"సమాజ్‌వాదీ పార్టీ నోయిడాను దోపిడీకి ఏటీఎంలా మార్చింది, కానీ నేడు బీజేపీ ప్రభుత్వ హయాంలో యూపీ అభివృద్ధికి చోదక శక్తిగా మారుతోంది. డబుల్– ఇంజిన్ విధానం ద్వారా ఇది సాధ్యమైంది" అని అన్నారు. 2004 నుంచి 2014 వరకు నిలిచిపోయిన విమానాశ్రయ ప్రాజెక్టును ఆలస్యం చేసినందుకు కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలను ఆయన విమర్శిస్తూనే, చివరకు దానికి శంకుస్థాపన చేసి, కార్యరూపం దాల్చినందుకు బీజేపీ –ఎన్డీఏ ప్రభుతాన్ని ప్రశంసించారు. గతంలో కేంద్రంలోని కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం, గత ఉత్తర్?ప్రదేశ్ ప్రభుత్వం ఈ విమానాశ్రయానికి శంకుస్థాపన చేయడానికి కూడా అనుమతించలేదు. 2004 నుంచి 2014 వరకు ఇది ఫైళ్లలోనే మరుగునపడిపోయింది. సమాజ్‌వాదీ పార్టీ ఉత్తర్‌ప్రదేశ్‌లో ఏ పనీ జరగనివ్వలేదు. కానీ బీజేపీ – ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే శంకుస్థాపన జరిగింది, ఇప్పుడు విమానాశ్రయాన్ని ప్రారంభిస్తున్నాం. అంతేకాకుండా, దేశంలోని రెండు ప్రధాన సరుకు రవాణా కారిడార్లు దాద్రీలో కలుస్తాయి, దీనివల్ల ఈ ప్రాంతానికి అనుసంధానం మెరుగుపడుతుంది" అని ఆయన అన్నారు. మూఢనమ్మకాలు, రాజకీయ భయం కారణంగా!

## అమెరికా- ఇరాన్ యుద్ధానికి నెల రోజులు




**ఇరాన్‌పై అమెరికా:** – ఇజ్రాయెల్ యుద్ధం మొదలై నెల రోజులు గడిచిపోయాయి. ఫిబ్రవరి 28న ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీని అమెరికా – ఇజ్రాయెల్ హత్య చేయడంతో మొదలైన ఈ సైనిక ఘర్షణ ఇంకా కొనసాగుతోంది. అయినా ఇప్పటిదాకా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్దేశించిన లక్ష్యాలేవీ నెరవేరలేదు. ట్రంప్ అంచనాలను మించిన రేంజులో ఇరాన్ సైన్యం ప్రతిఘటిస్తుండటం వల్లే ఈ పరిస్థితి నెలకొందని రక్షణ రంగ నిపుణులు అంటున్నారు. ఇంతకీ మార్చి 25న ట్రంప్ ప్రకటించిన 5 యుద్ధ లక్ష్యాలు ఏమిటి? త్వరలోనే యుద్ధాన్ని ముగిస్తామని మార్చి 28న అమెరికా ప్రెసిడెంట్ ఎందుకు ప్రకటించారు గత నెల రోజుల యుద్ధంలో అమెరికా ఏం సాధించింది లక్ష్యాలను పూర్తిగా సాధించకుండానే యుద్ధాన్ని ముగించే తొందరలో అమెరికా ఎందుకుంది

## అంగన్‌వాడీ పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని అంగన్‌వాడీ పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ 'తొలి ముద్ద'ను ప్రభుత్వం ప్రారంభించింది. అసెంబ్లీ కమిటీ హాల్?లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ స్కీమ్‌లో భాగంగా అంగన్‌వాడీ చిన్నారులకు రెడీ టూ కుక్ ఫుడ్ (ఉప్మా, కిచిడీ మిక్స్)ను బ్రేక్ ఫాస్ట్‌గా ప్రభుత్వం అందించను ంది. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్‌కు మొబైల్ ఫోన్‌లను రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఫహీం, చైల్డ్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ సీతా దయాకర్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. న్యూట్రిషన్ ఫుడ్ అందడం లేదు : ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం, ఈ పథకం ప్రారంభోత్సవానికి ఒక మంచి నేపథ్యం ఉందని గుర్తు చేశారు. గతంలో దేశంలో నిరక్షరాస్యతను తగ్గించే ందుకు, వ్యవసాయ అభివృద్ధికి తొలి ప్రధాని ఎడ్యుకేషన్, ఇరిగేషన్?కు ప్రాధాన్యత ఇచ్చారని, దేశంలో ప్రస్తుతం ఫుడ్ సెక్యూరిటీ ఉందని, కానీ న్యూట్రిషన్ ఫుడ్ అందడం లేదని తెలిపారు. అందుకే ప్రభుత్వం బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టిక ఆహారం అందిస్తోందని అన్నారు. ఇప్పుడు బ్రేక్ ఫాస్ట్? పథకాన్ని కూడా ప్రారంభించామని పేర్కొన్నా రు. ముందుగా మీ సమస్యలనే పరిష్కరిస్తాం : ప్రభుత్వం ఎంత మంచి ప్రణాళికలు చేసినా, అమలు చేయాల్సింది అంగన్‌వాడీ టీచర్లు మాత్రమేనని, అందుకే ప్రభుత్వం వారిపై గురుతర బాధ్యత పెట్టిందని స్పష్టం చేశారు. అంగన్‌వాడీ చిన్నారులను సొంత బిడ్డల్లా చూసుకుని, వారికి పౌష్టికాహారం అందించాలని కోరారు. అంగన్?వాడీ సిబ్బందిని ప్రభుత్వం కుటుంబ సభ్యుల్లా భావిస్తోందన్న ఆయన, ఆ శాఖ సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నా మని, ఏ మాత్రం ఆర్థిక వెసులుబాటు కలిగినా ముందుగా వారి సమస్యలనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అంగన్‌వాడీ పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ – 'తొలి ముద్ద'ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డిఅద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదు : ఈ క్రమంలోనే అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదని, సొంత భవనాలు నిర్మించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. ఆరేళ్లలోపు పిల్లలకు పౌష్టికాహారం అందితేనే వారిలో మానసిక ఎదుగుదల ఉంటుందని, పౌష్టికాహారం వస్తున్నాయని తెలిపారు. భవిష్యత్‌లో అవే అనారోగ్య సమస్యలకు దారి తీస్తున్నాయని అన్నారు. అలాంటి పరిస్థితులు రాకుండా ఉండేందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పథకాలను ప్రవేశపెట్టిందని వివరించారు.




## ఏపీకి అమరావతి మాత్రమే రాజధాని



**అమరావతి, మార్చి 28:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక్కటే రాజధాని ఉందని, అది అమరావతి మాత్రమేనని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. చంద్రబాబులాంటి వ్యక్తి చేతిలో ఏపీ ఉంటేనే అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాజధాని కోసం రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారని తెలిపారు. వైసీపీ పాలనలో అమరావతిపై కక్ష కట్టారని, మూడు రాజధానులంటూ మూడుముక్కలాట ఆడారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో ప్రజలకు రక్షణ లేకుండాపోయిం దన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులను హింసించారని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పవన్ అసెంబ్లీలో మాటా ్లడుతూ.. 'రాజకీయ స్థిరత్వం చాలా ముఖ్యం. తెలంగాణ వేరు.. ఏపీ వేరు అనే భావన మాకెప్పుడూ లేదు. తెలుగునేల అనేదొక్కటే మా భావన. రాష్ట్ర విభజనలో కాంగ్రెస్ బాధ్యతగా వ్యవహరించలేదు. రాజధాని లేని రాష్ట్రంగా మనం ఇంకా కొట్టుకుంటూనే ఉన్నాం. ఏపీ నేలపై ప్రేమతోనే ఎలాంటి షరతులు లేకుండా టీడీపీతో కలిశాం. రాష్ట్రాన్ని కాపాడుకోవాలనే కూటమిగా ఏర్పడ్డాం. వైసీపీ హయాంలో ఎక్కడ చూసినా అరాచకమే. ఇళ్ల నుంచి బయటకు రావాలంటే మహిళలు భయపడేవారు. ప్రశ్నించిన అందరిపైనా దాడులు చేశారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అంగన్‌వాడీ పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్

తెలంగాణ రాష్ట్రంలోని అంగన్‌వాడీ పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ 'తొలి ముద్ద'ను ప్రభుత్వం ప్రారంభించింది. అసెంబ్లీ కమిటీ హాల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ స్కీమ్‌లో భాగంగా అంగన్‌వాడీ చిన్నారులకు రెడీ టూ కుక్ ఫుడ్ (ఉప్మా, కిచిడీ మిక్స్)ను బ్రేక్ ఫాస్ట్‌గా ప్రభుత్వం అందించను ంది. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్‌కు మొబైల్ ఫోన్‌లను రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఫహీం, చైల్డ్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ సీతా దయాకర్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. న్యూట్రిషన్ ఫుడ్ అందడం లేదు : ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం, ఈ పథకం ప్రారంభోత్సవానికి ఒక మంచి నేపథ్యం ఉందని గుర్తు చేశారు. గతంలో దేశంలో నిరక్షరాస్యతను తగ్గించేందుకు, వ్యవసాయ అభివృద్ధికి తొలి ప్రధాని ఎడ్యుకేషన్, ఇరిగేషన్?కు ప్రాధాన్యత ఇచ్చారని



, దేశంలో ప్రస్తుతం ఫుడ్ సెక్యూరిటీ ఉందని, కానీ న్యూట్రిషన్ ఫుడ్ అందడం లేదని తెలిపారు. అందుకే ప్రభుత్వం బిడ్డ కడుపులో ఉన్నప ్పటి నుంచే తల్లికి పౌష్టిక ఆహారం అందిస్తోందని అన్నారు. ఇప్పుడు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని కూడా ప్రారంభించామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎంత మంచి ప్రణాళికలు చేసినా, అమలు చేయాల్సింది అంగన్‌వాడీ టీచర్లు మాత్రమేనని, అందుకే ప్రభుత్వం వారిపై గురుతర బాధ్యత పెట్టిందని స్పష్టం చేశారు.

## దీదీ చేసేవన్నీ 'విక్టిమ్ కార్డ్' రాజకీయాలు

**- బంగాల్ నుంచి టీఎంసీని తొలగించండి:**

**బంగాల్ :** బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై కేంద్ర హోం మంత్రి అమిత్? షా విమర్శలు గుప్పించారు. మమత ఎప్పుడూ బాధితురాలిగా (విక్టిమ్ కార్డు పొలిటిక్స్) నటిస్తుంటారని ఆరోపించిన ఆయన, దీదీ ఎత్తుగడలను బంగాల్ ప్రజలు ఇప్పుడు బాగా అర్థం చేసుకున్నారని అన్నారు. శనివారం అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రభుత్వంపై ఛార్జిషీటు విడుదల చేస్తూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "మమత బెనర్జీ ఎప్పుడూ బాధితురాలిగా నటిస్తూ రాజకీయాలు చేస్తుంటారు. కొన్ని సార్లు ఆమె కాలు విరగ్గొట్టుకుంటారు. మరికొన్ని సార్లు తలకు కట్టుకుంటారు. కొన్ని సార్లు అనారోగ్యానికి గురవుతారు. ఆపై మళ్లీ ఎన్నికల సంఘం ముందు నిలబడి ఆ సంస్థను దూషిస్తూ నిస్సహాయతను ప్రదర్శిస్తుంటారు. కానీ ఇప్పుడు ఈ విక్టిమ్ కార్డు రాజకీయాలను బంగాల్ ప్రజలు పూర్తిగా అర్థం చేసుకున్నారు. అదే విషయాన్ని ఆమెకు చెప్పడానికి నేను ఇక్కడకు వచ్చాను. "ఇక ఎస్ఐఆర్ విషయానికి వస్తే, కేవలం బంగాల్‌లోనే న్యాయాధికారులను నియమించారు. దేశంలో మరెక్కడా ఇలాంటి పరిస్థితి కనిపించలేదు. దీనికి కారణం ఏమిటో బంగాల్ ప్రజలకు మమతా బెనర్జీ సమాధానం చెప్పాలి. ఆమె ఎస్ఐఆర్‌పై ఆరోపణలు చేస్తున్నారు. దేశం నుంచి కూడా చొరబాటుదారులను వెళ్లగొట్టడమే బీజేపీ పార్టీ అజెండా"



# శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం వేడుకలు విజయవంతంగా నిర్వహించారు: రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్

**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**



భద్రాచలంలో రెండు రోజులు పాటు జరిగిన శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం వేడుకలు విజయవంతంగా నిర్వహించారని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. స్వామివారి వేడుకలు అత్యంత వైభోగంగా నిర్వహించుటలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పోటీపడి వారికి అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించారని అన్నారు. సుదూర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చినప్పటికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సౌకర్యాలు కల్పించారని ఆయన తెలిపారు. మహోత్సవ వేడుకల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసిన పాత్రికేయులను ఆయన అభినందించారు. వేడుకలు తిలకించేందుకు దేవస్థానం. ఆన్లైన్ ద్వారా ప్రత్యేకంగా టికెట్ విక్రయాలుకు చేపట్టిన చర్యలను ఆయన అభినందించారు. స్వామివారి వేడుకలు వీక్షించేందుకు ప్రపంచవ్యాప్తంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసారం నిర్వహించామని భద్రాచలం రాలేని భక్తులు ప్రపంచ వ్యాప్తంగా టివిలు, సోషల్ మీడియా ద్వారా వీక్షించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారని అన్నారు. ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాలు తలంబ్రాలు ఆనవాయితీగా వస్తున్నదని, ఆ క్రమంలోనే సీతారాముల కల్యాణం రోజున తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మహా పట్టాభిషేకం వేడుకలకు రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారని, ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అలాగే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో జిల్లా యంత్రాంగం పనిచేసి వేడుకలను విజయవంతం చేశారని అన్నారు. శ్రీరామనవమి రోజున కళ్యాణం ముగిసిన తదుపరి భద్రాచలంలో 80 తలంబ్రాలు కౌంటర్లు ఏర్పాటు ద్వారా అలాగే ఆర్టీసీ బస్సులలో భక్తులకు ఉచితంగా పంపిణీ చేశామని అన్నారు. ఎంతో ప్రాముఖ్యత ఉన్న స్వామి వారి తలంబ్రాలు కొరియర్, పోస్టల్, కార్గో ద్వారా పొందేందుకు దేవస్థానం భక్తులకు అవకాశం కల్పించారని, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. భద్రాద్రి వచ్చిన భక్తులుకు స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున సేవలు అందించి మంచినీళ్లు, మజ్జిగ, అన్నదానం చేసారని వారి సేవలను కొనియాడారు.

# ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్ల తొలగింపు:మద్రాస్ తండా సర్పంచ్ మలోత్ గంగాలి చొరవ

**నమస్తేభారత్:టేకులపల్లి,మార్చి 28**



మద్రాస్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని కొండంగుల బోడు మరియు మద్రాస్ తండా గ్రామాల్లో ఇళ్లపై ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను,లైన్లను తొలగించి ప్రధాన రహదారి పక్కకు మార్పించినట్లు సర్పంచ్ మలోత్ గంగాలి తెలిపారు.గత కొంతకాలంగా ఇళ్లపై నుంచి విద్యుత్ తీగలు వెళ్లడం వల్ల గ్రామస్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యేవారు.వర్షాకాలంలో షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉందని,అలాగే ఇళ్లపై అదనపు నిర్మాణాలు చేపట్టడానికి వీలు పడటం లేదని పలువురు గ్రామస్థులు సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై తక్షణమే స్పందించిన సర్పంచ్,విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి నిధులను సమకూర్చి,ఇళ్లపై ఉన్న స్తంభాలను తొలగింపజేశారు.కొత్తగా మెయిన్ రోడ్డు వెంబడి విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మలోత్ గంగాలి మాట్లాడుతూ..”ప్రజల భద్రతే మాకు ముఖ్యం ఇళ్లపై ప్రమాదకరంగా ఉన్న కరెంటు లైన్ల వల్ల ఏ క్షణాన ఏం జరుగుతుందోనన్న భయం ఉండేది.ఇప్పుడు ఆ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాం.గ్రామ అభివృద్ధికి,ప్రజల సౌకర్యార్థం మరిన్ని పనులు చేపడతాం” అని పేర్కొన్నారు.తమ సమస్యను తీర్చినందుకు కొండంగుల బోడు మరియు మద్రాస్ తండా గ్రామస్థులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీరాముడి పయనం..

- పులకించెను పుర ప్రపంచం..
- కొత్తూరులో అర్ధరాత్రి వరకు శోభాయాత్ర..
- అలరించిన చిన్నారుల కూచిపూడి నృత్యం..
- పెద్దల చేతుల మీదుగా చిన్నారులకు బహుమతులు అందజేసిన దాత సిటీ కేబుల్ వెంకటేష్

**నమస్తే భారత్ షాద్ నగర్ మార్చ్ 28:**



పురపాలక కేంద్రంలో నవమి వేడుకలను పురస్కరించుకొని జగదభిరాముడి కళ్యాణం అంగరంగ వైభవంగా సాగింది. సాయంత్రం పురవీధుల గుండా శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయుడి విగ్రహాలను ఊరేగించారు. వాడవాడలో భక్తులు ఎదురెళ్లి దర్శించుకున్నారు. నాట్య శ్రీ కళామండలి నిర్వాహకురాలు శ్రీజ ఆధ్వర్యంలో చిన్నారులు కూచిపూడి నృత్యంతో అలరించారు. ప్రారంభం నుంచి ముగింపు వరకు ఈ చిన్నారుల సేవను గుర్తిస్తూ స్థానిక సిటీ కేబుల్ వెంకటేష్, గ్రామ పెద్దలు సుదర్శన్ గౌడ్, మాసుల లక్ష్మయ్య, అంజయ్య, నాగరాజు చారి, రాజశేఖర్ రెడ్డి, రవి నాయక్, వాటర్ మల్లేష్, ఆంజనేయులు గౌడ్, శ్రీను చారి, జి. రవి , బాలు, మాసుల రామకృష్ణ ముదిరాజ్, అనిల్, చేతుల మీదుగా చిరు కానుకలను అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజు శర్మ, గణేష్ యాదవ్, బాలు, మాసల సురేందర్, నరసింహ గౌడ్, వెంకన్న, అనిల్,మురళి, ఉదయ్, రామ్‌జీ, ధీరజ్ పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి,

**లేబర్ కోడ్స్ ను వ్యతిరేకిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలి, లేబర్ కోడ్స్ ను వ్యతిరేకిస్తూ మార్చి 30న కొత్తగూడెంలో జరుగు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.**

**ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి.**

**నమస్తే భారత్ కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**



కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, లేబర్ కోడ్స్ ను వ్యతిరేకిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. టి యు సి ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మార్చి 30న కొత్తగూడెం లో జరుగు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. శనివారం కార్మికులను కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందు తరాల కార్మిక వర్గం పోరాడి రక్త తర్పణ చేసి సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పోరేట్ శక్తులకు దోచిపెట్టడానికి, కార్మికులను కట్టు బానిస లుగా తయారు చేయడానికి లేబర్ కోడ్స్ ను తీసుకురావడం దుర్మార్గమన్నారు. లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్ రద్దు కోసం, కార్మిక హక్కులను కాపాడుకోవడం కోసం చికాగో అమరవీరుల పోరాట స్ఫూర్తితో కార్మిక వర్గం పోరా టాలకు సిద్ధం కావాలన్నారు. లేబర్ కోడ్స్ ను వ్యతిరేకిస్తూ మార్చి 30న కొత్తగూడెంలో జరుగు నిరసన కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# నేత్రపర్వంగా శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం

- రామనామ స్మరణలతో మార్మోగిన మిథిలా ప్రాంగణం
- ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరి మార్ట్ ప్రారంభం

**నమస్తే భారత్ భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**





దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహించిన శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మిథిలా ప్రాంగణంలో శనివారం అత్యంత వైభవంగా జరిగిన ఈ మహోత్సవంలో దేశ నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్ల మహోత్సవానికి హాజరై స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి ఆశీస్సులు పొందారు. మహోత్సవాన్ని ఆద్యంతం తిలకిస్తూ భక్తి పరవశంలో పాల్గొన్నారు.పట్టాభిషేక వేడుకలు సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా అర్చకుల వేదమంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. తొలుత రామాలయంలో భద్రుని మండపంలో స్వామివారి పాదుకలకు అభిషేకం నిర్వహించారు. అనంతరం గౌతమీ నదీ తీరంనుంచి పవిత్ర తీర్థములను తీసుకువచ్చి రాజ లాంఛనాలతో మిథిలా ప్రాంగణానికి ఊరేగింపుగా స్వామివారిని తీసుకువచ్చారు. భాజా భజంత్రీల నాదాలు, సన్నాయి మేళాలు, భక్తుల కోలాటాలతో ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. కళ్యాణ మండపంలో స్వామివారు ఆశీనులైన అనంతరం విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం నిర్వహించారు. తరువాత పాదుకలు, రాజదండం, రాజముద్రిక, స్వర్ణ కిరీటం, ఖడ్గం, రత్నాభరణాలతో స్వామివారికి రాజలాంఛనాలు అలంకరించి పట్టాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఋగ్వేద, యజుర్వేద, సామవేద, అధర్వణ వేద పారాయణాలతో పాటు విష్ణు పురాణం, భగవత్ శాస్త్ర పారాయణాలు జరిగాయి. పుష్కర జలాలతో మహాకుంభ తీర్థప్రోక్షణ నిర్వహించగా, అనంతరం హారతులు సమర్పించారు.పట్టాభిషేక వేడుకల సందర్భంగా మిథిలా ప్రాంగణం మొత్తం శ్రీరామ నామ స్మరణలతో మార్మోగింది. కార్యక్రమం అనంతరం భక్తులపై పుణ్య నదీ జలాలను చల్లి ఆశీర్వదించారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణం, పట్టాభిషేకం వంటి ప్రధాన వేడుకలకు హాజరైన భక్తులు తీపి జ్ఞాపకాలతో వెనుదిరిగారు.ఈ మహోత్సవంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ ఐటీడీఏ పీఓ రాహుల్, దేవస్థానం ఈవో దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. భద్రాచలం ఆలయ అభివృద్ధి రామభక్తుల చిరకాల వాంఛ అని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సుమారు రూ.350 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించినట్లు తెలిపారు. భద్రాచలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని స్పష్టం చేశారు.అనంతరం ఐటీడీఏ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన గిరి మార్ట్‌ను గవర్నర్ సతీసమేతంగా ప్రారంభించారు. గిరిజనుల ఆర్థికాభివృద్ధి, వారి ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించడం లక్ష్యంగా ఈ గిరి మార్ట్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. అడవి ఉత్పత్తులు, సేంద్రీయ ఆహార పదార్థాలు, గిరిజన హస్తకళా వస్తువులను ఒకే వేదికపై విక్రయానికి అందుబాటులో ఉంచడం ద్వారా గిరిజనులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. గిరి మార్ట్ ప్రారంభానంతరం అక్కడ అమ్మకానికి ఉంచిన గిరిజన ఉత్పత్తులను గవర్నర్ సతీసమేతంగా పరిశీలించి, వాటి ప్రత్యేకతలు, తయారీ విధానం, మార్కెటింగ్ సదుపాయాల గురించి జిల్లా కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. గవర్నర్ పర్యటనను దృష్టిలో ఉంచుకొని పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసి శాంతిభద్రతలను కట్టుదిట్టంగా నిర్వహి ంచారు. మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగం సమన్వయంతో కృషి చేసింది.

# రాజీ మార్గమే రాజమార్గం.. కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ సువర్ణావకాశం

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా 12 బెంచీలు ఏర్పాటు
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**






కోర్టుల్లో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఒక అద్భుతమైన వేదిక అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శనివారం పేర్కొన్నారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ ?రాజీ మార్గమే రాజమార్గము అని రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవడం ద్వారా ఇరుపక్షాలు స్నేహపూర్వక వాతావరణం లో తమ కేసులను పరిష్కరించుకొనుటకు సువర్ణ అవకాశమని తెలిపారు.సివిల్ కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, మెయింటెనెన్సు కేసులు, బ్యాంక్ రికవరీ మరియు మోటార్ వాహన ప్రమాద బీమా కేసులను ఇరు వర్గాలు పరస్పర అంగీకారంతో రాజీ పడాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా కేసు పరిష్కారమైతే కోర్టు ఫీజు తిరిగి చెల్లించబడుతుందని, దీనివల్ల సమయం మరియు డబ్బు రెండూ ఆదా అవుతాయని వివరించారు.?ఇక్కడ కేసు పరిష్కారం కావడం వల్ల ఇరు పక్షాల మధ్య శత్రుత్వం పోయి సఖ్యత పెరుగుతుందని, లోక్ అదాలత్ ఇచ్చే తీర్పు సివిల్ కోర్టు డిక్రీతో సమానమని, దీనిపై మళ్ళీ అప్పీలుకు వెళ్లే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కక్షిదారులకు పులిహోర మరియు మంచినీళ్లు సదుపాయాన్ని ఎస్బిఐ బ్యాంక్ వారి సౌజన్యంతో కల్పించారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సరితా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, మెజిస్ట్రేట్స్ సుచరిత,బత్తుల రవికుమార్, వినయ్ కుమార్, సాయి శ్రీ, సీనియర్ జూనియర్ న్యాయవాదులు, పోలీస్ అధికారులు కోర్ట్ సిబ్బంది,బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి రైల్వే సైడింగ్ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలి

- ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన రైల్వే సైడింగ్ కాంట్రాక్ట్ కార్మికులు

**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**



మణుగూరు ఏరియా రైల్వేసైడింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించేలా సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో శనివారం నాడు రైల్వే సైడింగ్ కాంట్రాక్ట్ కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐ ఎఫ్ టి యు)రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతినెల ఏడవ తేదీ నాటికల్లా వేతనాలు చెల్లించాలని ఉన్నతాధికారుల ఆదేశాలు ఉన్నప్పటికీ ఆచరణలో కొంతమంది కాంట్రాక్టర్లు అమలు చేయడం లేదన్నారు ఈనెలాఖరు నాటికి కూడా మణుగూరు ఏరియా రైల్వేసైడింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి ఫిబ్రవరి నెల వేతనాలు బ్యాంక్ ఖాతాలో జమ కాలేదన్నారు. కోల్ బెల్ట్ ప్రాంతంలో పర్మినెంట్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులకు కూడా కిరాణా, ఇంటి కిరాయి, పిల్లల స్కూల్ ఫీజులు, కరెంట్ బిల్లు,ఆర్థిక లావాదేవీలు ఇలా ప్రతిదీ మూడో తేదీ నుండి మొదలై పదవ తేదీ వరకు లావాదేవీలు నడుస్తాయని అంతకుమించి జాప్యం జరిగితే ఆయా కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటాయని అన్నారు. ఏడవ తేదీ నాటికల్లా వేతనాలు చెల్లించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ చెల్లించని కాంట్రాక్టర్ పై ఎలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారో స్పష్టత లేని కారణంగా అట్టి ఆదేశాలు అమలుకు నోచుకోవటం లేదన్నారు. ఇప్పటికైనా ఏరియా యాజమాన్యం స్పందించి రైల్వేసైడింగ్ కాంటాక్ట్ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించేలా తగు చర్యలు చేపట్టాలని కోరారు, ఈ కార్యక్రమంలో కుంటా రవి, జి నాగేశ్వరరావు, కె వీర్రాజు, ఎం సాంబశివరావు, కె నాగేశ్వరరావు, ఎం భావ్ సింగ్, రామకృష్ణ, రజబ్ అలీ, తదితరులు పాల్గొన్నారు

## గోదావరిలో దూకి తల్లి,బిడ్డ ఆత్మాహత్యా యత్నం.. కాపాడిన మత్స్యకారులు



**భద్రాచలం :** భద్రాచలం గోదావరి వంతెన పై శనివారం మధ్యాహ్నం తీవ్ర కలకలం రేగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన ఓ మహిళ తన చిన్నారితో సహా వంతెనపై నుంచి నదిలోకి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.

స్థానికుల కథనం ప్రకారం పాల్వంచకు చెందిన సదరు మహిళ శనివారం మధ్యాహ్నం తన బిడ్డతో కలిసి భద్రాచలం గోదావరి వంతెన వద్దకు చేరుకుని చిన్నారితో సహ నదిలోకి దూకింది. గమనించిన ప్రయాణికులు, స్థానికులు ఒక్కసారిగా కేకలు వేయడంతో స్థానికంగా ఉన్న మత్స్యకారులు వారిని వెంటనే కాపాడారు.

క్షేమంగా తల్లీబిడ్డను బయటకు తీసుకువచ్చి భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. ప్రస్తుతం వారిద్దరి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే వారి ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

## ఒకేలా డిమాండ్ బుక్, అవుట్ కమ్ బడ్జెట్ బుక్.. ప్రభుత్వ నిర్లక్ష్యంపై జగదీశ్ రెడ్డి ఫైర్

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంపై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. బడ్జెట్‌కు సంబంధించి డిమాండ్ బుక్, అవుట్ కమ్ బడ్జెట్ బుక్ ఒకేలా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారో? సర్కస్ నడిపిస్తున్నారో అర్థం కావడం లేదంటే నిప్పులు చెరిగారు.

జగదీశ్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. డిమాండ్ బుక్స్‌లో అవుట్ కమ్ బడ్జెట్ ముద్రించారని తెలిపారు. అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి తన సొంత ఆర్థిక కారణాలపై బిజీగా ఉన్నట్లు అనిపిస్తుందని విమర్శించారు. తప్పు చేసి సరిదిద్దుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



అవుట్ కమ్ బడ్జెట్, ఈ ఏడాది గ్రాంట్స్ బుక్‌లు ఒకేలా ఉన్నాయని విమర్శించారు. గతంలో సాధించిన ఫలితాలు, ఈ ఏడాది గ్రాంట్స్‌పై ప్రభుత్వానికి స్పష్టత లేదని అన్నారు. డిమాండ్ బుక్, అవుట్ కమ్ బడ్జెట్ బుక్ ఒకేలా కాపీ పేస్ట్ చేశారని అన్నారు. ఉన్నది ఉన్నట్లు రెండు బుక్‌లు తయారుచేస్తే.. ప్రభుత్వం ఎలా నడుపుతున్నారని ప్రశ్నించారు. పవిత్రమైన అసెంబ్లీలో ప్రవేశపెట్టే బిల్లులపై ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అని ప్రశ్నించారు. ఇది పొరపాటు కాదు నేరమే అని స్పష్టం చేశారు. తక్షణమే తప్పును సర్దుకొని సభకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

సభలో ఇదే విషయమై మాట్లాడతానని స్పష్టం చేశారు.

## ఐపీఎల్ ప్రారంభం వేళ వారికి సజ్జనార్ హెచ్చరికలు

**హైదరాబాద్ :**2026 సందడి మొదలైంది. క్రికెట్ ఫ్యాన్స్ పండుగ లాంటి సీజన్. సమయంలో బెట్టింగ్ రాయుళ్లు రెచ్చిపోతుంటారు. ఐపీఎల్ వేళ వందల కోట్ల రూపాయలు చేతులు మారుతుంటాయి. ఐపీఎల్ బెట్టింగ్‌లను కట్టడి చేసేందుకు హైదరాబాద్ పోలీసులు కఠిన చర్యలకు సిద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా తాజాగా.. హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. అదే సమయంలో కీలక హెచ్చరికలు చేసారు. ఐపీఎల్ ప్రారంభం వేళ హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సజ్జనార్ కీలక సందేశం ఇచ్చారు. ఐపీఎల్ ప్రారంభం అవుతున్న వేళ క్రికెట్‌ను కేవలం క్రీడగా ఆస్వాదించండి. బెట్టింగ్ ఊబిలో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. గతంలో ప్రచారం ద్వారా వందలాది యాప్‌లను ప్రభుత్వం నిషేధించినప్పటికీ,




ఇప్పుడు టెలిగ్రామ్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికగా ఈ దందా కొత్త రూపం దాల్చింది. కేవలం డబ్బుకోసం ఇటువంటి ప్రమాదకరమైన యాప్‌లను ప్రమోట్ చేసే సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని సజ్జనార్ హెచ్చరించారు. ఆన్‌లైన్‌తోపాటు ఆఫ్‌లైన్ బెట్టింగ్‌పైనా ప్రత్యేక నిఘా పెట్టినట్లు హెచ్చరించారు.బెట్టింగ్ జరిగితే కఠిన చర్యలుఫామ్ హౌస్‌లు, రహస్య ప్రదేశాల్లో జరిగే బెట్టింగ్‌లపై నిరంతరం నిఘా ఉంటుందని తెలిపారు. బెట్టింగ్ మాఫియా చేతుల్లో పడకుండా యువత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బెట్టింగ్ వల్ల అప్పులపాలై కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి తెచ్చుకోవద్దు. మీ పరిసరాల్లో ఎవరైనా బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 లేదా మా వాట్సాప్ నంబర్ 94906 16555 కు సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.

## బీబీనగర్ సమీపంలో హైవేపై కారులో మంటలు.. పూర్తిగా దగ్ధం



**యాదాద్రి భువనగిరి జిల్లా :**బీబీనగర్ మండలం పరిధిలో జైన్ కంపెనీ సమీపంలో కేపాల్ వద్ద ఓ కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. టీఎస్ 03 జుచీ 6575 నంబర్ గల ఈ కారు వరంగల్ నుంచి హైదరాబాద్ వైపు ప్రయాణిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.కారు ఇంజిన్ నుంచి మంటలు రావడాన్ని గమనించిన కారు యజమాని అప్రమత్తమై వాహనం ఆపి, అందులో నుంచి దిగడంతో ప్రాణాపాయం తప్పింది. ఇది గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. కానీ మంటలు వేగంగా వ్యాపించడంతో కారు మాత్రం పూర్తిగా దగ్ధమైంది.

## కలవరపెడుతున్న గుండెపోటు.. వారం రోజుల్లో ఇద్దరు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు మృతి




**హైదరాబాద్ :**హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని జాతీయ స్థాయి వ్యవసాయ పరిశోధన, విద్యా నిర్వహణ సంస్థ వరుస గుండెపోటు మరణాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. కేవలం వారం రోజుల వ్యవధిలోనే ఇద్దరు ఉద్యోగులు మరణించడం అక్కడి సిబ్బందిని దిగ్భ్రాంతికి గురిచేసింది.తాజాగా శుక్రవారం రాత్రి అనిల్ కు మార్ అనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి మరణించాడు. బిహార్‌కు చెందిన అనిల్ కుమార్ ట్రైనింగ్ నిమిత్తం హైదరాబాద్‌లోని నార్మ్‌కు వచ్చాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి ఆకస్మికంగా ఛాతిలో నొప్పి అంటూ కుప్పకూలాడు. అతనికి చికిత్స అందించేలోపే ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. గత ఆదివారం కూడా నార్మ్‌లో విషాదం చోటు చేసుకుంది. సైంటిస్ట్ దామోదర్ రాత్రి భోజనం చేస్తుండగా ఒక్కసారిగా గుండె పోటుతో మరణించాడు. ఇలా వారం రోజుల వ్యవధిలోనే ఇద్దరు ఉద్యోగులు గుండెపోటుతో అలుముకున్నాయి.

## విశ్వాసం అంటే ఇది.. రూ.5 బిస్కెట్ ప్యాకెట్ వేస్తే 130కి.మీ వెంట నడిచిన శునకం

**ఆదిలాబాద్:**కుక్కను విశ్వాసానికి మారుపేరుగా చెబుతారు. అటువంటి కుక్కలు తమ యజమానుల పట్ల అమితమైన అభిమానాన్ని చూపిస్తాయి. ఒక్కొక్కసారి మనుషులుగా తోటి మనుషుల పైన మనం చూపించని విశ్వాసాన్ని కూడా కుక్కలు మన పట్ల చూపిస్తాయి. తాజాగా కేవలం ఒక ఐదు రూపాయలు విలువైన బిస్కెట్ ప్యాకెట్ వేసినందుకు విశ్వాసాన్ని చూపించిన కుక్క కథ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.ఐదు రూపాయల బిస్కెట్స్ పెట్టినందుకు కుక్క విశ్వాసం ఆదిలాబాద్ జిల్లాలోని గుడిహత్నూర్ లో జరిగిన ఓ సంఘటనలో కొంతమంది హనుమాన్ దీక్ష పరులు కొండగట్టు అంజన్న క్షేత్రానికి పాదయాత్రను మొదలుపెట్టగా, వారికి దారిలో ఆకలితో ఉన్న ఒక శునకం కనిపించింది. దానికి వారు ఐదు రూపాయలు విలువైన బిస్కెట్ ప్యాకెట్ ను అందించారు. ఈ చిన్న సహాయాన్ని మరిచిపోని ఆ మూగ జీవి వారిని ఫాలో అవుతూ వెళ్ళింది.ఒక కిలోమీటరు రెండు కిలోమీటర్లు కాదు ఏకంగా 130 కిలోమీటర్ల దూరం వారితోపాటు ఆ కుక్క కూడా పాద యాత్ర చేసింది. దీంతో అది అక్కడి వారందరి మనసులను



గెలుచుకుంది.హనుమాన్ దీక్ష చేపట్టి పాదయాత్ర చేస్తున్న వారితో పాటు కుక్క కూడా అత్యంత కఠినమైన తారు రోడ్ల పైన ఎండలో నడిచింది. దీంతో దాని కాళ్ళకి పొక్కులు వచ్చాయి. తీవ్రమైన నొప్పితో నడవలేని స్థితికి చేరుకున్నా అది భక్తులను వదిలిపెట్టి వెళ్లడానికి మాత్రం నిరాకరించింది. శునకం భక్తులకు 'జెడ్ ప్లస్' సెక్యూరిటీలాఅ కలిగా ఉన్న సమయంలో ఐదు రూపాయల బిస్కెట్లు వేసినందుకు అది చూపించిన విశ్వాసం వారందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది. ముఖ్యంగా, రాత్రి సమయంలో అటవీ మార్గం గుండా సుమారు 20 కిలోమీటర్ల మేర ప్రయాణించాల్సి వచ్చినప్పుడు, ఈ శునకం భక్తులకు 'జెడ్ ప్లస్' నడిచింది.

## నిర్మల్ జిల్లాలో పాము పిల్లల కలకలం..

**నిర్మల్ :**అనూహ్యంగా నివాస ప్రాంతాల్లో ఒక్కసారిగా పదుల సంఖ్యలో పాము పిల్లలు ప్రత్యక్షం కావడం కలకలం రేగింది. ఇళ్ల ముందు, వీధుల్లో, అలాగే ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రదేశాల్లో ఈ పాము పిల్లలు కనిపించడంతో ప్రజలు ఒక్కసారిగా గాబరా పడ్డారు. ఈ ఘటన నిర్మల్ జిల్లాలోని కుబీర్ మండలం జాం గాం గ్రామంలో అనూహ్య ఘటన స్థానికులను తీవ్ర భయాందోళనలకు గురి చేసింది.స్థానికుల వివరాల ప్రకారం.. రాత్రి వేళలో ఒక్క సారిగా ఈ పాము పిల్లలు బయటకు రావడం ప్రారంభమైందంటున్నారు. కొన్ని ఇళ్ల ప్రాంగణాలు, గోడల చుట్టూ, చెత్త



పేరుకుపోయిన ప్రాంతాల్లో ఇవి ఎక్కువగా కనిపించాయని తెలిపారు. ఒకేసారి ఇంత సంఖ్యలో పాములు కనిపించడం గ్రామస్తులను ఆశ్చర్యానికి గురిచేయడంతో పాటు భయానికి గురిచేసింది. పిల్లలు ఆడుకునే ప్రదేశాల్లో కూడా ఈ పాము పిల్లలు కనిపించడంతో తల్లిదండ్రుల్లో ఆందోళన మరింత పెరిగింది.కాగా ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశముందన్న భయంతో పిల్లలను బయటకు పంపేందుకు వెనుకాడుతున్నారు. రాత్రివేళ మాత్రమే కాకుండా పగటిపూట కూడా అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ పాము పిల్లలు ఎక్కడి నుంచి వచ్చాయన్నది ఇప్పటికీ స్పష్టంగా తెలియకపోవడం స్థానికుల్లో అనుమానాలను రేకెత్తిస్తోంది. సమీపంలో ఎక్కడైనా పాము గూడు ఉండి ఉండవచ్చని, లేదా ఇటీవల కురిసిన వర్షాల కారణంగా బిలాలు నిండి పోవడంతో పాములు బయటకు వచ్చి ఉండవచ్చని గ్రామస్తులు భావిస్తున్నారు.ఇక పాము పిల్లలు ఇంత సంఖ్యలో కనిపించడంతో సమీపంలో పెద్ద పాములు కూడా ఉండే అవకాశముందనే భయం గ్రామంలో నెలకొంది. అవి విషపూరిత జాతికి చెందినవేమో అన్న అనుమానంతో ప్రజలు మరింత అప్రమత్తంగా మారారు. ఈ ఘటనపై గ్రామస్తులు వెంటనే అటవీ శాఖ, స్థానిక అధికారులకు సమాచారం అందించారు. అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సురక్షితంగా చేపట్టారు.

## సప్తగిరి ఎక్స్‌ప్రెస్, చర్లపల్లి సూపర్ ఫాస్ట్ రైళ్లకు ఇకపై

**హైదరాబాద్ :**వేసవిలో ప్రయాణికుల అదనపు రద్దీని నియంత్రించేందుకు రైల్వే అధికారులు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వివిధ మార్గాల్లో నడిచే ఎక్స్‌ప్రెస్ రైళ్లకు అదనపు కోచ్‌లను జోడించనున్నట్లు వెల్లడించారు. ఇది తాత్కాలికమే. ఈ కోచ్‌ల పెంపు ఈ నెల చివరి వారం నుండి మే/జూన్ వరకు అమల్లో ఉంటుంది. ప్రయాణికులకు అదనపు సౌకర్యాన్ని కల్పించినట్టవుతుంది.డాక్టర్ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్– తిరుపతి మధ్య తిరిగే 16053 /16054, 16057/16058 సప్తగిరి ఎక్స్‌ప్రెస్‌లకు ఒక్కో చైర్ కార్ కోచ్‌ను తాత్కాలికంగా జతచేస్తారు. చెన్నై, తిరుపతి నుండి మార్చి 30 నుండి జూన్ 2వ తేదీ వరకు ఈ అదనపు కోచ్‌లు అందుబాటులో ఉంటాయి.కోచ్‌ల పెంపు తర్వాత, వాటి కూర్పు పెరుగుతుంది. చైర్ కార్– 11, జనరల్ సెకండ్ క్లాస్– 4,



దివ్యాంగులకు అనుకూల సెకండ్ క్లాస్ కోచ్– 1, లగేజ్ కమ్ బ్రేక్ వ్యాన్– 1 జత అవుతాయి. 12603/12604 డాక్టర్ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ – చర్లపల్లి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు ఒక స్లీపర్ క్లాస్ కోచ్‌ను అదనంగా జత చేయనున్నారు. చెన్నై నుండి చర్లపల్లికి అదనపు బోగీలను ఏర్పాటు అందుబాటులో ఉంటుంది.

## చలో హైదరాబాద్‌కు పిలుపు.. రాష్ట్రవ్యాప్తంగా ఆశావర్కర్ల అక్రమ అరెస్టులు




**హైదరాబాద్ :**చలో హైదరాబాద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి ఇందిరాపార్క్ వరకు శాంతి యుత ర్యాలీ నిర్వహించేందుకు బీఆర్‌టీయూ నేతలు, ఆశావర్కర్లు ముందస్తుగా అనుమతులు తీసుకున్నారు. కానీ ర్యాలీకి పర్మిషన్ ఇచ్చినట్లే ఇచ్చి బీఆర్‌టీయూ ఆశావర్కర్లను అక్రమంగా అరెస్టు చేస్తున్నారు.బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్; కార్యదర్శి మారయ్యను అర్ధరాత్రి పోలీసులు అరెస్టు చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఆశావర్కర్లు ఎక్క డికక్కడ అరెస్టు చేస్తున్నారు. పోలీసుల తీరుపై ఆశావర్కర్లు, బీఆర్‌టీయూ నేతలు మండిపడుతున్నారు. ధర్నాకు అనుమతులు ఇచ్చిన తర్వాత ఎందుకు అరెస్టు చేస్తున్నారని పోలీసులను నిలదీస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు దక్కుతున్న గౌరవమిదేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి తీరుతామని స్పష్టం చేశారు.జగిత్యాల జిల్లావ్యాప్తంగా గత రాత్రి దాదాపు 200 మంది ఆశావర్కర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వనపర్తి జిల్లాలో చలో హైదరాబాద్‌కు వెళ్తున్న పలువురు ఆశావర్కర్లను ముందస్తుగా అరెస్టు చేశారు. పెద్దమందడిలో ఐదుగురు, రేవల్లిలో ముగ్గురు, ఘన్‌పూర్‌లో ముగ్గుర్ని, గోపాల్‌పేటలో ఇద్దరు, వనపర్తి రూరల్‌లో అదుపులోకి తీసుకున్నారు.

## మంత్రి అజారుద్దీన్ కు పదవీ గండం, ఆ ఒక్కటే ఆప్షన్

**హైదరాబాద్ :**మంత్రి అజారుద్దీన్ కు పదవీ గండం ముప్పు పొంచి ఉంది. మంత్రిగా కొనసాగుతారా..లేదా ఇప్పుడు ఇదే చర్చ అధికార పార్టీలో ఎక్కువగా జరుగుతోంది. అజారుద్దీన్ మంత్రి పదవి చేపట్టి ఆరు నెలల కాలం పూర్తవుతోంది. ఎమ్మెల్సీగా ఇంకా ఆమోదం లభించలేదు. ఆరు నెలల్లోగా చట్టసభ సభ్యుడిగా ఎన్నిక కావాల్సి ఉంది. దీంతో.. మంత్రిగా అజారుద్దీన్ కొనసాగింపు విషయం లో రేవంత్ ఆలోచన ఏంటి.. ముందున్న ప్రత్యామ్నా యాలేంటి..మంత్రిగా అజారుద్దీన్ బాధ్యతలు చేపట్టి ఆరు నెలల గడువు సమీపిస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా హడావిడిగా అజారుద్దీన్ మంత్రివర్గంలోకి తీసకున్నారు. అయితే వచ్చే నెల 30వ తేదీతో ఆయన మంత్రి పదవి చేపట్టి ఆరు నెలలు ముగుస్తుంది. మంత్రి అయిన తరువాత ఆరు నెలల్లోపు చట్టసభల్లో సభ్యుడిగా ఎంపిక కావాల్సి ఉంటుంది. కానీ ఇంకా ముప్ఫయి రోజులు మాత్రమే సమయం ఉండటంతో ఎమ్మెల్సీ పదవిని భర్తీ చేసే అవకాశం కష్టంగా మారుతోంది. దీంతో.. ప్రభుత్వం ముందు ఉన్న ఆప్షన్లు ఇప్పుడు కీలకంగా మారుతున్నాయి. అందులో భాగంగా ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్సీల్లో ఎవరితో అయినా రాజీనామా చేయించాలి. దీని కోసం ఇద్దరి పేర్లు పార్టీలో ప్రచారం లో ఉన్నాయి. వారి స్థానంలో అజారుద్దీన్ ను ఎమ్మెల్సీ చేసే విధంగా ఆలోచన జరుగుతోంది.అజారుద్దీన్ ఎమ్మెల్సీ నిర్ణయం పైన కొత్తగా వచ్చిన గవర్నర్ ఏ నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు ఆసక్తిని పెంచుతోంది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అవకతవకలను సాకుగా చూపి గతంలో సుప్రీంకోర్టు పదవి నుంచి తప్పుకోవాలని చెప్పడంతో గవర్నర్ అభ్యంతరం చెప్పే అవకాశాలు ఉన్నాయనే వాదన ఉంది. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి దక్కాలంటే కొంత కష్టమైన పనేనన్నది కాంగ్రెస్ నేతలు అంతర్గత చర్చల్లో అంగీకరిస్తున్నారు. పార్టీ హైకమాండ్ మాత్రం



అజారుద్దీన్ ను కేబినెట్ లో కొనసాగించాలని.. ఎమ్మెల్సీ పదవి విషయంలో అవసరమైన నిర్ణయం తీసుకోవాలని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ కు సూచించినట్లు సమాచారం.

త్వరలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలు కూడా జరుగుతున్న సమయంలో సందిగ్ధంలో అజారుద్దీన్ మంత్రి పదవి పడిపోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి మరో సమస్యగా మారతోంది. ఒక వైపు అజారుద్దీన్ నియామకం పెండింగ్‌లో ఉండగానే, రాష్ట్ర మంత్రివర్గంలో మార్పులు, చేర్పులు ఉంటాయనే ప్రచారం జోరందుకుంది.

# రాజమండ్రి- కాకినాడ పోర్ట్ రైలు ప్రయాణికులకు ముఖ్య గమనిక

**కాకినాడ:**వేసవి సెలవుల్లో ప్రయాణికుల అదనపు రద్దీని నివారించడానికి రైల్వే అధికారులు పలు మార్గాల్లో ప్రత్యేక రైళ్లను నడిపించనున్నారు. చర్లపల్లి, తిరుపతి నుంచి ఈ ప్రత్యేక సర్వీ సులు వివిధ ప్రధాన గమ్య స్థానాల మధ్య అం దుబాటులో ఉన్నాయి. ఇప్పుడు వీటిల్లో మెజా రిటీ రైళ్లు రెగ్యులర్ సర్వీసులుగా మారడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రయా ణికుల నుండి అపూర్వ ఆదరణ అందుతున్న నేపథ్యంలో వీటిని రైల్వే అధికారులు ప్రత్యేక రైళ్ల నుండి రెగ్యులర్ ట్రైన్లుగా మార్పు చేశారు. అదే సమయంలో రాజమండ్రి- కాకినాడ మధ్య రాకపోకలు సాగిస్తోన్న ప్రత్యేక రైలు కూడా రెగ్యులర్ హోదాను పొందింది. ఈ సర్వీస్ ను క్రమబద్ధీకరించింది. ఈ విషయాన్ని భారతీయ జనతా పార్టీకి చెందిన రాజమండ్రి లోక్ సభ సభ్యురాలు పురందేశ్వరి వెల్లడిం చారు. గతంలో తాను చేసిన విజ్ఞప్తికి, అంద జేసిన వినతిపత్రాలకు రైల్వే మంత్రిత్వ శాఖ సానుకూలంగా స్పందించిందని అన్నారు. దీంతో రాజమండ్రి- కాకినాడ పోర్ట్ ప్రత్యేక రైలు ఇకపై రోజువారీ రైలు సర్వీస్ గా ప్రయా ణికులకు సేవలు అందిస్తుందని తెలిపారు. 07523/07524 రాజమండ్రి కాకినాడ పోర్ట్ స్పెషల్ ట్రైన్ ఇకపై రోజువారీ అందుబాటులో ఉంటుంది. దీని నంబర్ కూడా మారింది. 67301/67302 రాజమండ్రి- కాకినాడ పోర్ట్- రాజమండ్రి మెము ఎక్స్‌ప్రెస్ గా మారింది.ప్రతి రోజూ తెల్లవారు జామున 6: 15 నిమిషాలకు కాకినాడ పోర్ట్ నుండి బయలుదేరే నంబర్ 67301 మెము ఎక్స్ ప్రెస్ ఉదయం 8: 15 నిమిషాలకు రాజమండ్రికి చేరుకుంటుంది. రాజమండ్రి నుండి మధ్యాహ్నం 3 గంటలకు బయలుదేరే నంబర్ 67302 మెము ఎక్స్ ప్రెస్ సాయంత్రం 4: 40 నిమిషాలకు కాకినాడ పోర్ట్ కు చేరుకుంటుంది. కాకినాడ టౌన్, సామర్లకోట, మేడపాడు, బిక్కవోలు, అనపర్తి, ద్వారపూడి మీదుగా ఈ రైలు రాకపోకలు సాగిస్తుంది.ఈ నిర్ణయం ద్వారా రాజమండ్రి - కాకినాడ రోజువారీ ప్రయాణికులకు మరింత సౌకర్యం కలిగించినట్టయిందని, తక్కువ ఛార్జీతో కూడిన ప్రయాణం అందించామని పురందేశ్వరి తెలిపారు.



# రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించాలని ఏపీ అసెంబ్లీలో సుధీర్ఘ చర్చ




**అమరావతి :** ఏపీ రాజధానిగా అమరావతి కి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరుతూ కూటమి ప్రభుత్వం శనివారం అసెంబ్లీ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. స్పీకర్ అయ్యన్నపాత్రుడు సమావేశాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.ఏపీ ప్రభుత్వం అమరావతి రాజధాని అంశంపై అసెంబ్లీలో తీర్మాణం ప్రవేశపెట్టి కేంద్రానికి పంపింది. అయితే కేంద్రం కొన్ని సవరణల చేసి మరోసారి అసెంబ్లీ సమావేశం తీర్మానం చేసి పంపాలని ఇటీవల కేంద్రం ఏపీకి సూచించింది. ఈ మేరకు శనివారం జరిగిన సమావేశంలో విభజన చట్టం లోని సెక్షన్ 5లోని సబ్‌సెక్షన్ 2లో 'ఎట్ అమరావతి ' పదం చేర్చాలని , సీఆర్‌డీఏ - 2014 ప్రకారం క్యాపిటల్ సిటీ ప్రాంతాలతో సహా అమరావతిని చేర్చాలని కోరుతూ తీర్మానంపై సుధీర్ఘంగా చర్చ జరిగింది. అసెంబ్లీ సమావేశంలో దాదాపు 20 మంది సభ్యులు మాట్లాడారు.స్పీకర్‌తో పాటు మంత్రులు అచ్చె న్నాయుడు, నాదెండ్ల మనోహర్, వంగ లపుడి అనిత, నారా లోకేష్, విష్ణు కుమార్ రాజు, తదితరులు మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో ఏపీ సర్వనాశనం అయిందని ఆరోపించారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా వైఎస్ జగన్ కుట్ర చేశారని విమర్శించారు.

# తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ.. శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.45 కోట్లు



**తిరుమల :** కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామి కొలువుదీరిన తిరుమల భక్తుల రద్దీ కొనసాగుతుంది . వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 30 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు తెలిపారు.శుక్రవారం 67,526 మంది భక్తులు దర్శించుకోగా 25,780 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించు కున్న కానుకల వల్ల శ్రీవారి హుండీకి రూ. 3.45 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.టీటీడీకి రూ.10 లక్షలు విరాళం గుంటూరుకు చెందిన డాక్టర్ బాలాజీ గుంటుపల్లి అనే భక్తుడు టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు శుక్రవారం రూ.10,00,116 విరాళంగా అందించారు.ఈ మేరకు దాత తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.

# ఏప్రిల్ లో బ్యాంకులకు వరుస హాలిడేస్ స్కూళ్లకు వేసవి సెలవులపై తాజా ఉత్తర్వులు

**అమరావతి :**మరో మూడు రోజుల్లో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనుంది. ఏప్రిల్ తో విద్యా సంవత్సరం సైతం పూర్తి కానుంది. ఇప్పటికే జూన్ నుంచి ప్రారంభం కానున్న విద్యా సంవత్సరం అకడమిక్ క్యాలెండర్ ను ప్రకటించారు. వేసవి సెలవుల పైన తాజాగా ఉత్తర్వులు జారీ చేసారు. ఇక, ఏప్రిల్ లో కొత్త ఆర్థిక సంవత్సరం.. కొత్త లెక్కలు ప్రారం భించ నున్న బ్యాంకులకు భారీగా సెలవులు రాను న్నాయి. దీంతో, వినియోగదారులకు ఆర్బీఐ అలర్ట్ జారీ చేసింది.2026 ఏప్రిల్ నెలలో పం డుగలు, వార్షిక ముగింపు, వారాంతపు సెల వుల కారణంగా అనేక రోజులు బ్యాంకులు పనిచేయవు. ఆర్బీఐ ఖరారు చేసిన సెలవుల ప్రకారం ప్రకారం నెల మొదటి రోజు, అంటే ఏప్రిల్ 1న బ్యాంకులు మూసి ఉంటాయి. దీని ని ఆర్థిక ఖాతాల వార్షిక ముగింపు రోజుగా పాటిస్తారు. ఇది తప్పనిసరి సెలవుదినం కాబ ట్టి, దేశవ్యాప్తంగా చాలా బ్యాంకులు మూసి ఉ ంటాయి. ఏప్రిల్ 2న మౌనీ గురువారం సంద ర్భంగా కేరళలో సెలవు ఉండనుంది. ఏప్రిల్ 3న గుడ్ ఫ్రైడే కారణంగా దేశవ్యాప్తంగా బ్యాం కులు మూతపడనున్నాయి. అలాగే ఏప్రిల్ 14న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి, తమిళ నూతన సంవత్సరం, బైశాఖి వంటి పండుగల నేపథ్యంలో చాలా రాష్ట్రాల్లో బ్యాంకులకు సెలవు ప్రకటించారు. అలాగే ఆదివారాలు 5, 12, 19, 26 తేదీల్లోనూ




బ్యాంకులకు సెలవు ఉండనుంది. 11, 25 తేదీల్లో రెండు, నాలుగో శనివారం సందర్భంగా బ్యాంకులకు సాధారణ సెలవులు రానున్నాం ఋ.విద్యా సంస్థలకు వేసవి సెలవులు బ్యాంకులకు సెలవు వేళ ఆన్ లైన్ బ్యాంకింగ్ తో పాటుగా ప్రత్యామ్నాయ బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్బీఐ సూచి స్తోంది. ఇక.. ఏప్రిల్ నెలలో ఏప్రిల్ 3 (శుక్రవా రం) - గుడ్ ఫ్రైడే, ఏప్రిల్ 14 (మంగళవారం) - డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సెలవు ప్రకటించారు. కాగా..ఏప్రిల్ 24, 2026 నుండి జూన్ 11, 2026 వరకు వేసవి సెల వులు ప్రకటించారు. ఇంటర్ కాలేజీలకు ఏప్రిల్ 24వ తేదీ నుంచి మే 31 వరకు విద్యార్థులకు వేసవి సెలవులు ప్రకటించారు. జూన్ 1న కాలేజీలు తిరిగి ప్రారంభం కానున్నాయి. అక్టోబరు 5 నుంచి 9 వరకు క్వార్టర్లీ పరీక్షలు, దసరా సెలవులు ప్రకటించింది.

# వంట గ్యాస్ ఇక బుక్ చేయాలంటే, ఇలా తప్పనిసరి



**అమరావతి :**వంట గ్యాస్ కష్టాలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వాలు గ్యాస్ కొరత లేదని చెబుతున్నా... తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. గ్యాస్ బుకింగ్ గడువు ఇప్పటికే పెంచేసారు. డెలవరీ మాత్రం ఆలస్యం అవుతోంది. యుద్ధ కారణంగా భారీగా ధరలు పెంచినా.. సరఫరా మాత్రం ఇంకా పూర్తి స్థాయిలో మెరుగు పడలేదు. బుకింగ్స్ పెద్ద సంఖ్యలో వస్తున్నాయి. దీంతో.. వంట గ్యాస్ బుకింగ్ చేయాలంటే కొన్ని నిబంధనలు తప్పని సరి చేస్తూ తాజాగా మార్గదర్శకాలు జారీ అయ్యాయి.వంట గ్యాస్ బుకిం గ్ ఇప్పుడు వినియోగదారులకు సమ స్యగా మారుతోంది. బుకింగ్ గడువు పెంచిన కంపెనీలు డెలివరీ మాత్రం ఆలస్యం చేస్తు న్నాయి. ఇప్పుడు కనీసం బుక్ చేద్దామన్నా కొన్ని సార్లు అవ్వడం లేదు. సరిపడా గ్యాస్? నిల్వలు ఉన్నాయని.. ఆందోళన అవసరం లేదని ప్రభుత్వాలు చెబుతున్నా క్షేత్రస్థాయి పరిస్థితుల్లో మార్పు కనిపించడం లేదు. దీంతో, గ్యాస్ బుకింగ్? సేవలను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్రం చర్యలు తీసుకుంటోంది. ఇక నుంచి గ్యాస్ బుక్ చేయాలం టే ఈ-కేవైసీ చేయించుకోవడం తప్పనిసరి అని చెబుతోంది. ఇది వరకు రాయితీ డబ్బుల జమ కోసం మాత్రమే ఈ కేవైసీ చేయించుకోవాల్సిన అవసరం ఉండగా, ప్రస్తుతం గ్యాస్ బుక్? చేయాలన్నా ఈ-కేవైసీ పూర్తి చేయడం తప్పనిసరి చేసింది. ఇందుకు ఈ నెల 31 వరకు గడువు విధించింది. అప్పటిలోగా వినియోగదారులు ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించింది.ఈ కేవైసీ ఈ నెల 31 లోగా పూర్తి చేయాల్సిందేకాగా, ఇప్పటికే ఈ కేవైసీ పూర్తి చేసుకున్న వినియోగదారులకు మరోసారి అవసరం లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. చేయని వారు మాత్రం ఈ నెలాఖరులోగా ఖచ్చితంగా పూర్తి చేసుకోవాలని సూచిస్తుంది. వినియోగదారులు మీ-సేవ, గ్యాస్? ఏజెన్సీలను సంప్రదించి ఈ ప్రక్రియను పూర్తి చేసుకునే వెసులుబాటు కల్పించింది. ఈ కేవైసీ విధానం అమలు చేయటం ద్వారా వంట గ్యాస్ కష్టాల వేళ సరఫరా వ్యవస్థ పక్క దారి పట్టకుండా నియంత్రించే చెబుతున్నారు.


# శ్రీవారి దర్శనం టికెట్ల బుకింగ్స్‌లో కీలక మార్పులు, ఇక సులభంగా

**తిరుమల:**తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. శనివారం తో పాటుగా వరుస సెలవుల కారణంగా భక్తుల రద్దీ ఒకింత ఎక్కు వగానే ఉంది. వేసవి తీవ్రత ముద రకముందే తిరుమల శ్రీనివాసుడిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించు కునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తిరుమలకు చేరుకుంటున్నారు. పరీక్షలు ముగుస్తుండటంతో రానున్న రోజుల్లో మరి ంత పెరిగే అవకాశం ఉంది. ఇదే సమయంలో టీటీడీ మరో కీలక నిర్ణయం తీసుకుంది.టీటీడీ శ్రీవాణి ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్ విధానంలో కీలక మార్పులు చేసింది. శ్రీవాణి ట్రస్టు దాతలు ఎదుర్కొంటున్న



సమస్యలకు చెక్‌పెట్టేలా టీటీడీ కీలక మార్పులు చేపట్టింది. ఒకేసారి విరా ళం ఇవ్వడంతోపాటు టికెట్లకు పేమెంట్ చే సి బుక్ చేసుకునేలా నూతన విధానాన్ని శుక్రవా రం నుంచి అందుబాటులోకి తీసుకొ చ్చింది. ప్రస్తుతం ప్రతిరోజూ తిరుపతి ఎయిర్ పోర్టులో 200 శ్రీవాణి టికెట్లు జారీ చేయడం తోపాటు కరెంట్ బుకింగ్ కోటా కింద ఉదయం 9 గంటలకు 800 టికెట్లను ఆన్‌లైన్‌లో జారీ చేస్తున్నారు. అయితే రూ.10వేలు విరాళం కట్టి, మరోసారి టికెట్ కోసం లాగిన్ అయ్యేలోపే 800 టికెట్ల కోటా పూర్తవుతోంది. దీంతో ట్రస్టు కు విరాళం ఇచ్చిన దాతలు దర్శన టికెట్లు దొరక్క ఇబ్బంది పడు తున్నారు. ఈ సమ స్యలకు చెక్‌పెట్టేలా యూనియన్ బ్యాంక్ సహకారంతో ఏకకాలంలో విరాళం కట్టడం తోపాటు టికెట్ ధరను చెల్లించి, టికెట్లు పొం తెచ్చారు.

# ఏపీలో ఆ జిల్లాల్లో పెనం మీద ఉన్నట్టే- అత్యధిక ఉష్ణోగ్రత




**అమరావతి :**ఏపీలో రోజురోజుకూ ఎండ తీవ్రత అధిక మౌతోంది. ఉక్కపోత జనాన్ని ఉక్కిరిబిక్కిరి చే స్తోంది. నడి వేసవి రాకముందే రోళ్లు పగి లేలా ఎండలు కాస్తోన్నాయి. ప్రజలు రోడ్ల మీ దికి రావాలంటే హడలిపోయే పరిస్థితి నెల కొంది. ఇది ఇప్పట్లో ఆగేలా కనిపించట్లేదు. ముమ్ముందు ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశాలు లేకపోలేదు. ఉపరితల ఆవర్తనం వల్ల మొన్నటివరకు వర్షాలు పడ్డాయి గానీ ఇప్పుడు పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది.ఇప్పటికే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రత దిమ్మ తిరిగేలా చేస్తోంది. రికార్డుస్థాయిలో టెంపరేచర్ నమోదవుతోంది. 40 డిగ్రీల ఎండ కాయడం సాధార ణమైపోయింది. చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు దాదాపు అన్ని ప్రాంతాల్లో కూడా ఇదే స్థాయిలో ఉష్ణోగ్రత నమోద వుతో ంది. ఈ ఎండలకు వడగాల్పులు తోడవు తున్నా యి. వేడి గాలులు మరింతగా జనాన్ని ఇబ్బందులకు గురి చేస్తోన్నాయి.ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లో వేడిగాలులు, ఉష్ణోగ్రత పంజా విసురుతున్నాయి. ఏప్రిల్, మే నెలల్లో ఎండ తీవ్రత 45 నుంచి 47 డిగ్రీల వరకు ఉండొచ్చనే అంచనాలు వ్యక్తమౌతోన్నాయి. శు క్రవారం నంద్యాల, కడప జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. నంద్యాల జిల్లా గుల్లదుర్తిలో 42.1 డిగ్రీ, కడప జిల్లా కమలాపురంలో 42.0 డిగ్రీల మేర పగటి ఉష్ణోగ్రత రికార్డయింది. ప ల్నాడు, తిరుపతి తెలిపింది.

# ఆకాశంలో ఉండగా ఇండిగో విమానం ఇంజిన్ ఫెయిల్.. వైజాగ్ విమానానికి త్రుటిలో తప్పిన ముప్పు

**ఢిల్లీ:**దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో ఇండిగో విమానానికి త్రుటిలో ప్రమాదం తప్పింది. విశాఖ పట్నం నుంచి ఢిల్లీ వస్తున్న ఇండిగో విమానం(6జు 579)లో సాంకేతిక లోపం తలెత్తి ంది. ఇంజిన్ ఫెయిల్ అయినట్లు అను మానం రావడంతో అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. రన్ వే 28 వద్ద ఫుల్ ఎమర్జెన్సీ ప్రకటించారు. సాంకేతిక సమస్య తలెతినప్పటికీ.. పైలట్ చాకచక్యంగా వ్యవహరించి విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేశారు.

ఈ క్రమంలో ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలోని రన్ వే 28పై హైవే అలర్ట్ విధించారు. ఎలాంటి పరిస్థితిని అయినా ఎదుర్కొనేందుకు అన్ని అత్యవసర సేవల సిబ్బందిని సిద్ధంగా ఉంచారు. ఉదయం 10.53 గంటల సమయంలో ఎమర్జెన్సీ సమాచారం అందడంతో




అగ్నిమాపక సిబ్బంది సహా అన్ని విభాగాలు స్పందించారు. అత్యవసర ల్యాండింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా రన్‌వే పొడవునా ఫైర్ ఇంజిన్లు, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అన్ని స్టాండర్డ్ సేఫ్టీ ప్రొటోకాల్స్‌ను అమలు చేశారు. ఇక విమానాన్ని పైలట్లు జాగ్రత్తగా నియంత్రిస్తూ ఎమర్జెన్సీ చేశారు.

# తిరుపతి వెళ్తుండగా యాక్సిడెంట్.. వరంగల్‌కు చెందిన ముగ్గురు దుర్మరణం



**చిత్తూరు జిల్లా :**బంగారుపాళ్యం మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తిరుపతి -- బెంగళూరు జాతీయ రహదారిపై శేషాపురం వద్ద ఆగివున్న ఆర్టీసీ బస్సును ఓ కారు వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం చెందారు .ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని పరిశీలి ంచారు. మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కాగా, మృతులను వరంగల్‌కు చెం దిన శ్రీధర్ రావు, లక్ష్మీ, ఆద్వికగా పోలీసులు గుర్తిం చారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కాగా, బెంగళూరు నుంచి తిరువ ంలకు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

# స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల సేవల పై ప్రభుత్వం అనూహ్య నిర్ణయం, తాజా ఆదేశాలు

**అమరావతి :**ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామ, వార్డు సచి వాలయాల పేర్లు మార్పు చేసింది. ఉద్యోగుల బాధ్యతల విషయంలోనూ ప్రక్షాళన చేసింది. వారికి కొత్త బాధ్యతలు అప్పగించింది. పౌర సేవల విషయంలో వారి పాత్ర కీలకంగా మారుతోంది. ఇదే సమయంలో ప్రభుత్వం ఈ స్వర్ణ గ్రామ, వార్డుల విషయంలో మరో ఆసక్తి కర నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

స్వర్ణ గ్రామ, వార్డుల పనితీరు పై ప్రభుత్వం ఫోకస్ చేసింది. ఇందుకోసం క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆ శాఖ డైరెక్టర్ ఎం. శివప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. స్వర్ణ గ్రామం, వార్డు కార్యాలయాల సేవల నాణ్యతను మెరుగుపర్చేందుకు ఆర్గనైజేషన్ ఫెర్ఫార్మెన్స్ ట్రాకింగ్ సిస్టమ్ (ఒపిటిఎస్) అమల్లోకి తీసుకువస్తున్నట్లు ఈ ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ




విధానంపై అమలుపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరారు. ఈ కొత్త విధానంలో భాగంగా, ప్రతి స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల్లో క్యూఆర్ కోడ్ ఆధారిత పబ్లిక్ ఫీడ్బ్యాక్ సిస్టమ్ ఏర్పాటు చేయనున్నారు. ప్రజలు కార్యాలయానికి వచ్చినప్పుడు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి, అందుతున్న సేవలపై తమ అభిప్రాయాన్ని సులభంగా తెలియజేసేందుకు అవకాశం ఈ విధానంతో లభిస్తుంది.

సచివాలయ వ్యవస్థలో సేవల పై ప్రజాభిప్రాయంఇందుకు స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ఒపిటిఎస్ పోర్టల్ లో తప్పనిసరిగా లాగిన్ అయ్యి, క్యూఆర్ కోడ్ పోస్టర్ ను పిడిఎఫ్ ఫార్మేట్లో డౌన్లోడ్ చేసి కలర్ ప్రింట్ తీసుకోవాల్సి ఉంటుంది. ఆ కలర్ ప్రింట్ను కార్యాలయంలో ప్రజలకు స్వర్ణ గ్రామం కనిపించే ప్రదేశాల్లో ప్రవేశ మార్గంలో, వేచి ఉండే ప్రదేశంలో, సర్వీసు కౌంటర్ వద్ద, నోటీసు బోర్డు వంటి ప్రదేశాల్లో పోస్టర్లు ప్రదర్శించాలి. పెద్ద కార్యాలయాల్లో ఒకటి కంటే ఎక్కువ పోస్టర్లు ఏర్పాటు చేయాలని, ప్రజలను ఫీడ్ బ్యాక్ ఇవ్వడానికి ప్రోత్సహించాలని ఆదేశించారు. లాగిన్ వివరాలు గోప్యంగా ఉంచాలని సూచించారు. ఫీడ్ బ్యాక్ ఇవ్వాలనుకున్న పౌరులు కార్యాలయంలోని క్యూఆర్ కోడ్ను తమ స్మార్ట్ ఫోన్తో స్కాన్ చేస్తే వెబ్ పేజ్ ఓపెన్ అవుతుంది. దీనిలో కార్యాలయ సిబ్బంది పనితీరు ఎలా ఉంది?, మీరు కార్యాలయానికి వచ్చిన పని సంతృప్తి కరంగా జరిగిందా?, కార్యాలయ సిబ్బంది అందుబాటులో ఉన్నారా? అనే 3 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఉంటాయి. కింద ఇచ్చిన సమాధానాలను పౌరులు ఎంపిక చేసుకున్న అనంతరం పేరు, మొబైల్ నెంబరు వివరాలు నమోదు చేసి సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. రాష్ట్రస్థాయిలో ఫీడ్ బ్యాక్ సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలను 3 ఉన్నతాధికారులు చేపడతారు. దీని ద్వారా సేవలలో పారదర్శకత పెరిగి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందే అవకాశం ఉందని చెబుతున్నారు.

# హోర్ముజ్ జలసంధి దాటిన మరో రెండు భారత చమురు నౌకలు.. రక్షణగా వస్తున్న నేవీ

ఇరాన్ :ఇండియాకు మరో గుడ్ న్యూస్. చమురు ఉన్న రెండు భారత నౌకలు హోర్ముజ్ జలసంధి నుంచి బయల్దేరాయి. వీటికి భారత నేవీ రక్షణ కల్పిస్తోంది. ప్రస్తుతం ఇరాన్ యుద్ధం కారణ ంగా హోర్ముజ్ జలసంధి వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొన్న సంగతి తెలిసిందే. వివిధ దేశాలకు చెందిన చమురు నౌకలు జలసంధి మార్గంలో సముద్రంపై నిలిచిపోయాయి. పరిమితంగా ఇరాన్ కొన్ని నౌకలకు అనువ స్తోంది.వాటిలో ఇండియా నౌకలు కూడా ఉన్నాయి. భారత నౌకలకు ఇరాన్ ప్రత్యేక అనుమతులిస్తోంది. దీంతో కొన్ని నౌకలు ఇండియా చేరుక ంటు న్నాయి. ఇటీవలే శివాలిక్, నందా దేవి నౌకలు ఇండియా వచ్చిన సంగతి తెలిసిందే. అలాగే ట్యాంకర్స్ పైన్ గ్యాస్, జగ్ వసంత్ నౌకలు



కూడా హోర్ముజ్ నుంచి వచ్చేశాయి. అయినప్పటికీ ఇంకా ఇండియా నౌకలు సహా అనేక దేశాల నౌకలు సముద్రంలో అనుమతుల కోసం ఎదురు చూస్తు న్నాయి. అలాగే, ఈ మార్గం నుంచి బయ ల్దేరే నౌకలు అన్నీ ఒకే మార్గంలో వెళ్లడం లేదు. అక్కడి ఉద్రిక్త పరిస్థితులు, మార్గాలను బట్టి తమ రూట్స్ మార్చుకుని వేర్వేరు దారుల్లో ప్రయాణిస్తున్నాయి. అలాగే, అక్కడ జీపీఎస్ సేవలు కూడా అందడం లేదు. దీంతో నౌకలు కదలడం ఇబ్బందిగా మారింది. ఈ నేపథ్యంలో భారతీయ వాణిజ్య నౌకలకు రక్షణగా, ఇండియన్ నేవీకి సంబంధించిన నౌకలు సాయమందిస్తున్నాయి.గల్ఫ్ ప్రాంతంలో భారతీయ నౌకలు మోహరించారు. మన నౌకలు సురక్షితంగా ఇండియా చేరే వరకు నేవీ నౌకలు రక్షణగా ఉంటున్నాయి. అంతర్జాతీయ నౌకా రవాణాకు సంబంధించి హోర్ముజ్ జలసంధి చాలా కీలకం. ప్రపంచంలో 20 శాతం చమురు ఈ మార్గం గుండానే వెళ్తుంది. అలాంటిది ఈ జలసంధి ఇప్పుడు మూసి ఉండటంతో సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి.

# తల్లి చనిపోయినా బతికే ఉందని చెప్పి.. ఏడేళ్లుగా పెన్షన్ తీసుకున్న కొడుకు.. కేసు నమోదు

ఉత్తరప్రదేశ్:ఓ వ్యక్తి తన తల్లి ఏడేళ్ల క్రితమే చని పోయినప్పటికీ ఆమె పేరిట పెన్షన్ తీసుకున్నాడు. తల్లి బతికే ఉన్నట్లుగా తప్పుడు డాక్యుమెంట్‌లు సృష్టించి ఏడేళ్లుగా పెన్షన్ పొందుతూ వచ్చాడు. ఈవిధంగా మొత్తం రూ.44 లక్షలు కాజేశాడు. ఉత్తరప్రదేశ్ లోని మీరట్ ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. స్వాతంత్ర్య సమరయోధుడి భార్య అయిన శాంతి దేవి 2018 డిసెంబర్ 9న మరణించారు.అయితే ఆమె కుమారుడు ప్రేమ్ సింగ్, తన తల్లి బతికే ఉన్నట్లు నకిలీ పత్రాలు సృష్టించాడు. ఫేక్ లైఫ్ సర్టిఫికెట్లను బ్యాంకులో సమ ర్పించి ఆమెకు వచ్చే స్వాతంత్ర్య సవ ంరయోధుల, డిఫెన్స్ పెన్షన్‌ను కొనసాగేలా




చేశాడు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలోని సకోటి తాండా బ్రాంచ్ ఖాతా నుంచి ఏటీఎం, యూపీఐ ద్వారా మొత్తం రూ.44,38,096 విత్‌డ్రా చేశాడు. ఈ మోసం 2025 అక్టోబర్ 8న సర్ధానా సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్‌కు అందిన ఒక ఫిర్యాదుతో బయటపడింది. దాంతో అప్రమత్తమైన బ్యాంకు అధికారులు ఖాతాను పరిశీలించగా అక్రమాలు వెలుగు చూశాయి.అనంతరం బ్యాంకు మేనేజర్ 2025 నవంబర్ 27న దౌరాలా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. పోలీసులు తొలుత చర్యలు తీసుకోకపోవడంతో ఫిర్యాదుదారు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు బుధవారం ప్రేమ్ సింగ్‌తో పాటు అతనికి సహకరించిన వ్యక్తులపై మోసం, ఫోర్జరీ, కుట్ర వంటి సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసుపై దౌరాలా ఇన్‌స్పెక్టర్ సుమన్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. దర్యాప్తు జరిపి నిందితులపై చట్టపరమైన చెప్పారు.

# భార్యతో అసహజ శృంగారం నేరం కాదు.. మధ్యప్రదేశ్ హైకోర్టు తీర్పు



మధ్యప్రదేశ్ :ఓ కేసులో మధ్యప్రదేశ్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. భార్య 'అసహజ శృం గారం' జరిపారన్న ఆరోపణలపై భర్త మీద ఐపీసీ సెక్షన్ 377 కింద కేసు నమోదు చేయ డం చెల్లదని స్పష్టం చేసింది. ఈ మేరకు గ్వాలి యర్ ధర్మాసనం కీలక తీర్పు వెలువరించింది. వివరాల్లోకి వెళ్తే.. మధ్యప్రదేశ్‌లోని భింద్ జిల్లాకు చెందిన ఓ మహిళ తన భర్తపై తీవ్ర ఆరోపణలు చేసింది.తన భర్త తనపై అసహజ శృంగారానికి పాల్పడ్డాడని, వరకట్నం కోసం వేధించాడని, దాడిచేసి బెదిరించాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. దాంతో పోలీసులు ఆమె భర్తపై సెక్షన్ 377 (అసహజ నేరాలు), 498ఏ (వరకట్న వేధింపులు), 323 (దాడి), 506 (బెదిరింపులు) కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసును రద్దు చేయాలని కోరుతూ భర్త హైకోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ మిలింద్ రమేష్ ఫడ్కే, సెక్షన్ 377 కింద నమోదైన కేసును కొట్టివేశారు.వివాహిత దంపతుల మధ్య జరిగే లైంగిక చర్యలను ఈ సెక్షన్ కింద నేరంగా పరిగణి ంచలేమని ధర్మాసనం అభిప్రాయపడింది. వైవాహిక బంధంలో భర్త తన భార్యతో చేసే లైంగిక చర్య అత్యాచారం కాదని సెక్షన్ 375 లో ఉన్న మినహాయింపును కోర్టు ప్రస్తావించింది. అందువల్ల భార్యాభర్తల మధ్య జరిగే అసహజ సంభోగాన్ని కూడా సెక్షన్ 377 కింద నేరంగా చూడలేమని స్పష్టంచేసింది. అయితే వరకట్న వేధింపులు, దాడి, బెదిరింపులకు సంబం ధించిన ఇతర సెక్షన్ల కింద కేసులను కొట్టివేయడానికి కోర్టు నిరాకరించింది. అసహజ శృంగార ఆరోపణ మినహా ఇతర ఆరోపణలపై విచారణ కొనసాగించాలని ఆదేశించింది. ఇటీవల గ్వాలియర్-చంబల్ ప్రాంతంలో వైవాహిక వివాదాల్లో సెక్షన్ 377ను ఆయుధంగా వాడుతున్నారని కోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది.

# గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు తీవ్రతరం.. అబుదాబిలో ఐదుగురు భారతీయులకు గాయాలు

ఢిల్లీ:గల్ఫ్ దేశాల పై ఇరాన్ క్షిపణి దాడులతో విరుచుకుపడుతున్నది. క్షిపణి శకలాలు మీద పడి యూఏఈ లోని అబుదాబి ఐదుగురు భారతీయులు గాయపడ్డారు. అబుదాబిలోని అధి కారులు ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ఇదిలా వుంటే తమవైపు దూసుకొచ్చిన ఓ బాలిస్టిక్ క్షిపణిని గగనతల రక్షణ వ్యవస్థలు సమర్థవంతంగా అడ్డుకున్నాయని, యూఏఈ రక్షణ మంత్రిత్వశాఖ పేర్కొన్నది.క్షిపణి శకలా లు కెజాద్‌లోని రెండు ప్రాంతాల్లో పడటంతో పెద్దఎత్తున మంటలు చెలరేగినట్లు యూఏఈ డిఫెన్స్ మినిస్ట్రీ తెలిపింది. మంటలను అదుపులోకి



తీసుకొచ్చేందుకు అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నది. ఈ క్రమంలో అక్కడ ఉన్న ఐదుగురు భారతీయులు గాయపడ్డారని, ప్రస్తుతం వారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపింది.కాగా పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు రోజురోజుకి మరింత పెరుగుతున్నాయి. అమెరికా- ఇజ్రాయెల్ దేశాలకు, ఇరాన్‌కు మధ్య కొనసాగుతున్న యుద్ధంలోకి తాజాగా హౌతీలు కూడా ఎంట్రీ ఇచ్చినట్లు తెలుస్తోంది. శనివారం యెమెన్ నుంచి ఓ క్షిపణి తమదేశం వైపు దూసుకొచ్చిందని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ పేర్కొన్నది. ఇరాన్‌కు మద్దతుగల హౌతీలు దక్షిణ ఇజ్రాయెల్ పైకి బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించాయని,తెలిపింది.

# 3 ప్రభుత్వ బ్యాంకులకు ఆర్బీఐ షాక్.. రూల్స్ బ్రేక్ చేస్తే ఊరుకునేదే లేదంటూ



ఢిల్లీ:రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల నాలుగు ఆర్థిక సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంది. నిబంధనలను ఉల్లంఘిం చిన ందుకు గానూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ ఇండి యాతో పాటు ఫిన్‌టెక్ సంస్థ పైన్ ల్యాబ్స్‌పై భారీ జరిమానాలు విధించింది. ఆర్బీఐ ఒక ప్రకటనలో ఈ వివరాలను స్పష్టం చేసింది. యూనియన్ బ్యాంక్‌కు 95.40 లక్షలు, సెంట్రల్ బ్యాంక్‌కు 63.60 లక్షలు, బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 58.50 లక్షల చొప్పున జరిమానాలు పడ్డాయి. పైన్ ల్యాబ్స్‌పై ?3.10 లక్షల పెనాల్టీ విధించినట్లు కేంద్ర బ్యాంకు వెల్లడించింది.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అనధికార ఎలక్ట్రానిక్ లావాదేవీల విషయంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శించింది. కొంత మంది ఖాతాదారుల అకౌంట్లలో, లావాదేవీలు జరిగిన 10 పని దినాలలోగా తిరిగి డబ్బులు జమ చేయడంలో విఫలమవడంతో ఆర్బీఐ నిబం ధనలను ఉల్లంఘించింది. అంతే కాకుండా, కిసాన్ క్రెడిట్ కార్డ్ అకౌంట్ల సిస్టమ్ ఆధారిత అసెట్ క్లాసిఫికేషన్ ప్రక్రియలో కూడా నిబంధనలను బ్యాంక్ పాటించలేదు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు కేవైసీ (నో యువర్ కస్టమర్) నిబంధనలు పాటించనందుకు జరిమానా పడింది. నిర్దిష్ట గడువులోగా కొందరు కస్టమర్ల కేవైసీ రికార్డులను సెంట్రల్ కేవైసీ రికార్డ్స్ రిజిస్ట్రీకి అప్‌లోడ్ చేయడంలో బ్యాంక్ విఫలమైంది. కొన్ని సందర్భాల్లో, ఖాతాదారులకు ఇప్పటికే బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ అకౌంట్లు ఉన్నప్పటికీ, వారికి మళ్లీ అవే ఖాతాలను తెరిచింది. ఆర్బీఐ మార్గదర్శకాలను అతిక్రమించినట్లు కేంద్ర బ్యాంకు పేర్కొంది.బ్యాంక్ ఆఫ్ ఇండియాకు కొన్ని ప్రాధాన్య రంగ రుణ ఖాతాలపై అనధికారికంగా యాడ్-హాక్ సర్వీస్ ఛార్జీలు, ఇన్‌స్పెక్షన్ ఛార్జీలు, ప్రాసెసింగ్ ఛార్జీలు వసూలు చేసినందుకు జరిమానా విధించారు. అంతే కాకుండా, గడువు ముగిసిన టర్మ్ డిపాజిట్ రసీదులకు సంబంధించి తిరిగి చెల్లించాల్సిన వడ్డీని కూడా విఫలమైంది.

# తండ్రైన పోలీస్ అధికారిని హత్య చేసిన పోలీస్ కుమార్తె.. భర్త ఫిర్యాదుతో అరెస్ట్

ముంబై: ప్రియుడితో పెళ్లికి నిరాకరించిన తండ్రైన పోలీస్ అధికారిని పోలీస్ కుమార్తె హత్య చేసింది. ఆ తర్వాత పోలీస్ వ్యక్తిని పెళ్లాడింది. అయితే మూడేళ్లకే వారి వివాహ బంధం బీటలు వారింది.ఈ నేపథ్యంలో పోలీస్ భర్త అసలు గుట్టును రట్టు చేశాడు. మహారాష్ట్రలోని చంద్ర్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 45 ఏళ్ల జయంత్ బల్లావర్ పోలీస్ అధికారి. పోలీస్ అయిన ఆయన కుమార్తె ఆర్య, పోలీస్ శిక్షణ పొందుతున్న ఆశిష్ ప్రేమించుకున్నారు. అయితే వీరిద్దరి సంబంధాన్ని తండ్రి జయంత్ నిరాకరించాడు. ఈ నేపథ్యంలో ఆయన అడ్డు తొలగించుకునేందుకు వారిద్దరూ కలిసి కుట్ర పన్నారు.కాగా, 2023 ఏప్రిల్ 25న పోలీస్ అధికారి జయంత్ డ్యూటీకి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. పోలీస్ అయిన కుమార్తె ఆర్య, విషం కలిపిన మిల్క్‌షేక్ ఆయనకు ఇచ్చింది. అది తాగిన జయంత్, చంద్రపూర్‌లోని జిల్లా



మేజిస్ట్రేట్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ కళ్లు తిరగడంతో కుప్పకూలి మరణించారు. అయితే అనారోగ్యం వల్ల ఆయన ఆకస్మికంగా చనిపోయినట్లు పోలీస్ అధి కారులు భావించారు. జయంత్ మృతిపై ఎవరికీ అనుమానం కలుగకపోవడంతో ఈ కేసును మూసివేశారు.మరోవైపు తండ్రి మర ణం తర్వాత ఆర్య, ఆశిష్ పెళ్లి చేసుకు న్నారు. అయితే వారి బంధం ఎంతో కాలం నిలువలేదు. క్రమశిక్షణారాహిత్యం, దుష్ప్రవర్తన కారణంగా పోలీస్ శిక్షణ నుంచి ఆశిష్‌ను తొలగించారు. ఆర్య తన పుట్టింటిలోనే నివసించడంతో భార్యాభర్తల మధ్య గొడవలు ఎక్కువయ్యాయి.అయితే ఈ పరిణామాల నేపథ్యంలో గత వారం ఆశిష్ స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు. మూడేళ్ల కిందట తన భార్య విషం కలిపిన మిల్క్‌షేక్ ఇచ్చి పోలీస్ అధికారి అయిన తండ్రిని హత్య చేసిందని ఆరోపించాడు. తమ పెళ్లి కోసం ఆమె ఈ కుట్రకు పాల్పడిందని, బంధువు ద్వారా విషం కొనుగోలు చేసిందని చెప్పాడు.కాగా, ఇది తెలుసుకుని పోలీసులు షాక్ అయ్యారు. ఆశిష్ ఆరోపణలపై దర్యాప్తు చేయగా అది నిజమని తేలింది. ఈ నేపథ్యంలో భార్యాభర్తలైన ఆర్య, ఆశిష్‌తో పాటు ఆమె కజిన్ అయిన 22 ఏళ్ల చైతన్య, విష పదార్థం సరఫరా చేసిన మరో వ్యక్తితో సహా నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. దీనిపై మరింతగా దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# జ్యోతిష్కుడు అశోక్ ఖరత్‌తో సంబంధం నేపథ్యంలో.. ప్రభుత్వ, పార్టీ పదవులకు రూపాలీ రాజీనామా

ముంబై: పలువురు మహిళలపై అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొంటున్న జ్యోతిష్కుడు అశోక్ ఖరత్‌తో సంబంధంపై విమర్శల నేపథ్యంలో ప్రభుత్వ, పార్టీ పదవులకు రూపాలీ చకాన్కర్ రాజీనామా చేశారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) మహారాష్ట్ర మహిళా విభాగం అధ్యక్ష పదవికి శుక్రవారం రాజీనామా సమర్పించారు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ అధ్యక్షురాలు సునేత్ర పవర్‌తో చర్చించిన తర్వాత ఎన్సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలి పదవికి రాజీనామా సమర్పించా' అని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు.కాగా, అశోక్ ఖరత్, ఆయన ఆలయ ట్రస్ట్‌తో ఉన్న సంబంధాలు వెలుగులోకి వచ్చిన తర్వాత మార్చి 20న మహారాష్ట్ర రాష్ట్ర



మహిళా కమిషన్ అధ్యక్ష పదవి నుంచి రూపాలీ తప్పుకున్నారు. సీఎం ఫడ్నవీస్ సూచన మేరకు ఆ పదవికి చేసిన రాజీనామా లేఖను కూడా డిప్యూటీ సీఎం సునేత్ర పవర్‌కు ఆమె అందజేశారు. అశోక్ ఖరత్ ఆర్థిక వ్యవహారాలతో గానీ, ఆయనపై వచ్చిన ఆరోపణలతో గానీ తనకు ఎలాంటి సంబంధం లేదని ఆమె అన్నారు.మరోవైపు నాసిక్ జిల్లా మిర్గావ్‌లో ఒక ఆలయ ట్రస్ట్‌కు అధిపతిగా, ప్రముఖ జ్యోతిష్కుడిగా పేరుగాంచిన అశోక్ ఖరత్ గత మూడేళ్లుగా తనపై అత్యాచారం చేసినట్లు ఒక మహిళ ఆరోపించింది. దర్యాప్తు చేసిన పోలీసులు డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. సుమారు 58 మంది మహిళలతో లైంగిక చర్యల వీడియోలను ఒక పెన్ డ్రైవ్‌లో గుర్తించారు. దీంతో మర్చంట్ నేవీ మాజీ కెప్టెన్ కూడా అయిన అశోక్ ఖరత్‌ను వ ార్చి 18న పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయనపై ఇప్పటి నమోదయ్యాయి.


# రాజకీయాల్లోకి ప్రముఖ దర్శకుడు సీ సుందర్.. మధురై సెంట్రల్ నుంచి బరిలోకి..



తమిళనాడు:తమిళనాడురాష్ట్రానికి చెందిన ప్రముఖ సినీ దర్శకుడుసీ సుందర్ తొలిసారి ప్రత్యక్ష రాజకీ యాల్లోకి వస్తున్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఆయన మధురై సెంట్రల్ నియో జకవర్గం నుంచి బరిలో దిగనున్నారు. తమిళనాడు రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 23న ఒకే విడతలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగ నుంది.ఈ ఎన్నికల్లో దర్శకుడు సుందర్ అన్నా డీఎంకే కూటమిలోని పుతియ నీతి కట్చి పార్టీ అభ్యర్థిగా బరిలో దిగుతున్నారు. విష యాన్ని పీఎన్‌కే పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసీ షణ్ము గం ప్రకటించారు. సుందర్ అనా ్నడీఎంకేకు పార్టీకి చెందిన రెండాకుల గుర్తుతో పోటీ చేస్తా రని ఆయన తెలిపారు. కాగా సుందర్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడంపై ఆయన భార్య, బీజేపీ సీనియర్ నాయకురాలు కుష్బూ సుందర్ స్పందించారు.సుందర్ ప్రజల మనిషిగా మారాలని లక్ష్యంగా పెట్టుకున్నాడని కుష్బూ అన్నారు. మూడు దశాబ్దాలుగా తన సినిమాలను ఆదరించిన తమిళ ప్రజలకు సుందర్ సేవ చేయాలని భావిస్తున్నారని చెప్పారు. కాగా తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అధికార డీఎంకే, ప్రతిపక్ష అన్నాడీఎంకే కూటమిల మధ్యనే ప్రధాన పోటీ జరుగనుంది.


# సమ్మర్ లో ఈ ప్రాంతాలకు వెళ్తే రావాలనిపించదు.. తక్కువ బడ్జెట్ లో ఇలా చుట్టేయండి..

హైదరాబాద్ :సమ్మర్ వచ్చేసింది. ఏప్రిల్ నెలలో ఎండలు ఇంకా మండిపోనున్నాయి. మార్చి నెలలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నా యి. ఇక ఏప్రిల్, మే లో ఉష్ణోగ్రతలు అధికమయ్యే అవ కాశం ఉంది. మరో నాలుగు రోజుల్లో ఏప్రిల్ ప్రారంభం కానుంది. ఏప్రిల్ లో ఎండల నుంచి దూరంగా ప్రకృతికి దగ్గరగా వెళ్లాలని ఉందా.. అలా హాయిగా చల్లని ప్రదేశాల్లో విహరించాలని ఉందా..? అయితే మీకోసం ఏప్రిల్ లో చూడాల్సిన అద్భుతమైన ప్రదేశాలు ఇక్కడ ఉన్నా యి. ఈ ప్రాంతాలను తక్కువ టైమ్ లోనే చుట్టి రావచ్చు. వేసవిలో బెస్ట్ టూరిస్ట్ ప్రాం తాలుగా ఇవి ప్రాముఖ్యత పొందాయి. అయితే ఎలోని అఇఅస్త్రశీ ట్రావెల్ స్టోరీస్ కథనం తెలిపిన ప్రకారం.. సమ్మర్ లో భారత్ లో సందర్శించడానికి అనువైన కొన్ని ప్రదేశాల గురించి తెలుసుకుందాం..ఇందులో కర్ణాట కలోని కూర్గ్ ప్రాంతం ఎంతో ప్రసిద్ధి చెందింది. వేసవిలో కూర్గ్ ను అనేకమంది



పర్యటకులు సందర్శిస్తుంటారు. కూర్గ్ ప్రాంతంలోని సుగంధ ద్రవ్యాలు, కాఫీ, టీ తోటలను ఏప్రిల్ నెలలో మరింతగా ఆస్వాదించవచ్చు. కూర్గ్ కొండలపై నిరంతరం కమ్ముకుని ఉండే పొగమంచు ఓ మంచి విహార ప్రదేశంగా ఉంటుంది. కూర్గ్ అత్యుత్తమ ఆతిథ్యం, సంస్కృతికి కూడా ప్రసిద్ధి చెందింది. అలాగే కేరళలోని పాలక్కాడ్ ప్రాంతం కూడా బెస్ట్ టూరిస్ట్ స్పాట్ గా గుర్తింపు పొందింది. పాలక్కాడ్ ప్రాంతాన్ని కేరళ ముఖద్వారం అని కూడా అనేకమంది పిలుస్తుంటారు.పశ్చిమ కను మలలో దిగువ భాగంలో ఉన్న కేరళలోని పాలక్కాడ్ ప్రాంతం ఏప్రిల్ నెలలో భారత్ లో సందర్శించడానికి ఉత్తమమైన ప్రదేశాల్లో ఒకటిగా ఉంది. ఇక్కడి దట్టమైన అడవులు, రమణీయమైన పచ్చని కొండ ప్రాంతాలు, హడావుడి నగర జీవితం నుంచి గొప్ప ఉపశమనాన్ని కలిగిస్తాయి. ఇక కర్ణాటకలోని హంపి ప్రాంతం కొండల్లో దాగి ఉంటుంది. ఇక్కడ పురాతన విజయనగర సామ్రాజ్యానికి చెందిన ఆలయాలు, రాజ భవనాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. అందువల్ల ప్రకారం వేసవిలో భారత్ లో సందర్శించడానికి ఇది ఉత్తమమైన ప్రదేశాల్లో ఒకటిగా నిలుస్తోంది.అలాగే కేరళలోని వయనాడ్ ప్రాంతం పశ్చిమ కనుమల్లో నెలకొన్న ప్రకృతి సౌందరమైన ప్రాంతం. వయనాడ్ ప్రాంతం పూర్తిగా పచ్చదనంతో ఉంటుంది.

# ఉలిక్కిపడ్డ గార్డెన్ సిటీ..డెడ్ బాడీతో పోలీసులకు సరెండర్




బెంగళూరు: నమ్మిన బంధమే యమపాశమైంది. ఒకే ఇంట్లో ఉంటూ కళ్లు గప్పిన వావివరుసలు లేని వైనం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. బెంగళూరులోని బన్నేరుగట్ట ప్రాంతంలో జరిగిన ఈ ఘోర హత్యోదంతం ఇప్పుడు నగరంలో హాట్ టాపిక్ గా మారింది.అసలేం జరిగిందిబెంగళూరుకు చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి భైరప్పనహళ్లిలో కుక్కల పెంపక కేంద్రం నిర్వహిస్తున్నాడు. శ్రీనివాస్ తన బావమరిది రంజిత్ (24)తో ఎంతో సన్నిహితంగా ఉండేవాడు. రంజిత్ స్వయానా శ్రీనివాస్ భార్య తమ్ముడు. వీరిద్దరి మధ్య బంధుత్వమే కాదు, మంచి స్నేహం కూడా ఉండేది. అయితే, ఈ స్నేహం వెనుక ఒక నల్లని నీడ కమ్ముకుంటుందని శ్రీనివాస్ ఊహిం చలేదు. శ్రీనివాస్‌కు వివాహమైన ఒక చెల్లెలు ఉంది. దురదృష్టవశాత్తూ, రంజిత్ తన బావ చెల్లెలితోనే అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న శ్రీనివాస్ షాక్‌కు గురయ్యాడు. "ఇది ధర్మం కాదు.. వావివరుసలు చూసుకో.. మన కుటుంబాల పరువు తీయకు" అంటూ రంజిత్‌ను పలుమార్లు హెచ్చరించాడు. పెద్ద మనుషులతో చెప్పించినా, నచ్చజెప్పే ప్రయత్నం చేసినా రంజిత్ తీరు మారలేదు. సరికదా, తన ప్రవర్తనతో శ్రీనివాస్‌ను మరింత రెచ్చగొట్టసాగాడు.రంజిత్ ప్రవ ర్తనతో విసిగిపోయిన శ్రీనివాస్, ఎలాగైనా దీనికి ముగింపు పలకాలని నిర్ణయిం చుకున్నాడు. రంజిత్‌ను చర్చల సాకుతో బన్నేరగట్ట సమీపంలోని బిల్వరదహళ్లి అనే నిర్మానుష్య ప్రాంతానికి పిలిచాడు. అక్కడ మళ్ళీ అదే విషయంపై ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఆవేశం కట్టలు తెంచుకోవడంతో, శ్రీనివాస్ వెంట తెచ్చుకున్న ఇనుప రాడ్‌తో రంజిత్ తలపై బలంగా బాదాడు. ఒక్క దెబ్బకే రంజిత్ రక్తపు మడుగులో కుప్పకూలి అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు.పోలీస్ స్టేషన్‌లో 'లైవ్' సరెండర్‌హత్య చేసిన తర్వాత శ్రీనివాస్ పారిపోలేదు.రంజిత్ మృతదేహాన్ని తన వాహనంలో వేసుకుని నేరుగా బన్నేర్‌గట్ట పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు.

# లాంఛ్‌కు రెడీగా 2026 సుజుకి బర్గ్‌మాన్ స్ట్రీట్- టీజర్ చూశారా?



ద్విచక్ర తయారీ సంస్థ సుజుకి మోటార్‌సైకిల్ ఇండియా, తన 2026 సుజుకి బర్గ్‌మాన్ స్ట్రీట్ స్కూటర్‌ను ఏప్రిల్ 2న విడుదల చేయడానికి సిద్ధమైంది. దీనిలో భాగంగా కంపెనీ తాజాగా ఒక టీజర్‌ను విడుదల చేసింది. ఈ టీజర్ చిత్రం స్కూటర్ హెడ్‌ల్యాంప్‌ను క్లుప్తంగా చూపిస్తోంది. ఇది భారత మార్కెట్ కోసం ఉద్దేశించిన, తర్వాతి తరం (అవక్ష్-స్త్రవఅవతీ-ఫ్అశీఅ) "2026 సుజుకి బర్గ్‌మాన్ స్ట్రీట్" అని బలంగా సూచిస్తోంది. ఈ బర్గ్‌మాన్ స్ట్రీట్ 2018 నుంచి విక్రయాలకు అందుబాటులో ఉంది. ఇది 125ఎఎ విభాగంలో సుజుకి అత్యధికంగా అమ్ముడవుతున్న స్కూటర్లలో ఒకటిగా కొనసాగుతోంది. 2026 సుజుకి బర్గ్మాన్ స్ట్రీట్ డిజైన్: ఈ స్కూటర్ టీజర్, ప్రస్తుత మోడల్‌కు భిన్నంగా, స్ప్లిట్ హెడ్‌ల్యాంప్ లేఅవుట్‌తో కూడిన సరికొత్త హెడ్‌ల్యాంప్ సెటప్‌ను వెల్లడిస్తోంది. చూస్తుంటే, ఈ కొత్త డిజైన్ అంతర్జాతీయ మార్కెట్లలో అమ్ముడవుతున్న అధిక-డిస్‌ప్లేస్‌మెంట్ బర్గ్‌మాన్ మోడళ్ల నుంచి ప్రేరణ పొందినట్లు కనిపిస్తోంది. సుజుకి మోటార్‌సైకిల్ ఈ స్కూటర్‌కు సంబంధించిన సాంకేతిక వివరాలను ఇంకా వెల్లడించనప్పటికీ, తాజా "సుజుకి యాక్సెస్"లో ప్రవేశపెట్టిన అప్‌డేట్‌ల నుంచి కొత్త బర్గ్మాన్ స్ట్రీట్ ప్రయోజనం పొందే అవకాశం ఉంది. ఈ అప్‌డేట్‌లలో 125ఎఎ సింగిల్-సిలిండర్ ఇంజిన్‌కు చేసిన మార్పులు ఉన్నాయి, అవి: అప్‌డేట్ చేసిన క్యామ్‌షాఫ్ట్ ప్రొఫైల్, సవరించిన ఫ్యూయల్ ఇంజెక్టర్ మౌంటింగ్ యాంగిల్, కొత్తగా డిజైన్ చేసిన క్రాంక్‌కేస్, ఎయిర్ ఇన్‌టేక్ సిస్టమ్‌లో మెరుగుదలలు. సుజుకి యాక్సెస్ ట్రాన్స్‌మిషన్?ను కూడా అప్డేట్? చేశారని, ఇందులో కొత్త 'రోలర్-టైప్ వన్-వే క్లచ్', సవరించిన క్లచ్ స్ప్రింగ్‌లు ఉన్నాయని గమనించాలి. ఇప్పుడు 2026 సుజుకి బర్గ్‌మాన్?లో కూడా ఇటువంటి మార్పులనే ఆశించవచ్చు; వీటితో పాటు, ఈంజెక్టర్ మౌంటింగ్ యాంగిల్, కొత్తగా డిజైన్ చేసిన క్రాంక్‌కేస్, ఎయిర్ ఇన్‌టేక్ సిస్టమ్‌లో మెరుగుదలలు. సుజుకి యాక్సెస్ ట్రాన్స్‌మిషన్?ను కూడా అప్డేట్? చేశారని, ఇందులో కొత్త 'రోలర్-టైప్ వన్-వే క్లచ్', సవరించిన క్లచ్ స్ప్రింగ్‌లు ఉన్నాయని గమనించాలి. ఇప్పు మోడల్‌కు ప్రత్యేకమైన ట్యూనింగ్ కూడా ఇందులో ఉండవచ్చు. ఈ విభాగంలో పెరుగుతున్న పోటీని దృష్టిలో ఉంచుకుని, సుజుకి బర్గ్‌మాన్ స్ట్రీట్ 150 వంటి అధిక డిస్‌ప్లేస్‌మెంట్ వెర్షన్‌ను ప్రవేశపెట్టవచ్చని కూడా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. 6 సుజుకి బర్గ్‌మాన్ ఫీచర్లు (అంచనా): ఈ అప్?కమింగ్ సుజుకి బర్గ్‌మాన్ స్ట్రీట్ మోడల్ ఫీచర్ల పరంగా కొన్ని అప్డేట్?లను కూడా పొందవచ్చు. 2025 యాక్సెస్ 125 మోడల్‌లో పరిచయం చేసిన 4.2-అంగుళాల రంగు ుఖీ డిస్‌ప్లేతో పాటు, అదనపు కనెక్టివిటీ ఫీచర్లు కూడా ఇందులో ఉండే అవకాశం ఉంది. ఈ అప్డేట్?తో, ఈ 'మాక్సీ-స్టైల్' స్కూటర్‌లో ూాదీూ సదుపాయం కూడా అందుబాటులోకి రావచ్చు.

# సౌందర్య సంరక్షణకు 'రోజ్‌వాటర్' - మీరు ఎలా ఉపయోగిస్తున్నారు?



రంగురంగుల గులాబీలను చూస్తే మనసుకు ఆహ్లాదంగా అనిపిస్తుంది. అయితే, సౌందర్య పరిరక్షణలోనూ రోజర్ వాటర్ పాత్ర ఎంతో ఉందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో గులాబీ రేకులను నీటిలో మరిగించి ఆవిరి చేయడం ద్వారా తయారయ్యే ఈ సహజ ద్రవంలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయని చెబుతున్నారు. ఇది చర్మంపై చికాకును తగ్గించడం నుంచి జుట్టుకు పోషణ అందించడం వరకు ఎన్నో రకాలుగా ఉపయోగపడుతుందని తెలియజేస్తున్నారు. తెలుసుకుందాం!టోనర్‌గా : గులాబీలో ఉండే సమతుల్య గుణాలు దీనిని ఒక అద్భుతమైన టోనర్?గా మారుస్తాయి. ఇది చర్మం జూం స్థాయిని క్రమబద్ధీకరించడానికి, రంధ్రాలను బిగుతుగా చేయడానికి, వాపును తగ్గించడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. రోజ్?లో విటమిన్లు, ముఖ్యంగా విటమిన్ సి తో పాటు ఫినోలిక్ సమ్మేళనాలు, కెరోటినాయిడ్లు, టోకోఫెరోల్, బయోఫ్లేవనాయిడ్లు, టానిన్లు, అస్థిర నూనెల, పెక్టిన్‌లను సమృద్ధిగా కలిగి ఉంటాయని పేర్కొంది. మండే ఎండల్లో చర్మ సంరక్షణ - ఈ జాగ్రత్తలు అవసరమంటున్న ఫేస్ మిస్ట్ : రోజ్ వాటర్? చర్మానికి తక్షణమే తాజాదనాన్ని, ఉత్తేజాన్ని ఇస్తుంది. ఇది చర్మాన్ని హైడ్రేట్ చేయడమే కాకుండా చర్మ సమతుల్యతను కాపాడుతుందని నిపుణులు చెబుతున్నారు. క్లెన్సర్?గానూ : రోజ్?వాటర్? మంచి క్లెన్సర్?గా కూడా పని చేస్తుందట. ఇది మన ముఖంపై ఉన్న జిడ్డుని, పేరుకుపోయిన మురికిని తొలగించి చర్మాన్ని తాజాగా మార్చుతుందని నిపుణులు చెబుతున్నారు. గులాబీ రేకుల్లోని సహజసిద్ధమైన నూనెలు సహకరిస్తాయంటున్నారు. ఈ క్రమంలో స్నానం చేసే నీటిలో కొద్దిగా రోజ్‌వాటర్ లేదా కొన్ని గులాబీ రేకలను వేసుకుంటే చర్మం మెరుపును సంతరించుకుంటుందట. నల్లటి వలయాలు : కళ్ల కింద నల్లటి వలయాల్ని తగ్గించుకోవడానికి రోజ్‌వాటర్‌ను ఉపయోగించవచ్చంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కొద్దిగా రోజ్‌వాటంని తీసుకొని అందులో కాటన్?ను ముంచి కళ్ల కింద మృదువుగా మర్దన చేయాలంటున్నారు. ఇలా వారానికి రెండు లేదా మూడు సార్లు చేస్తే మంచి ఫలితం ఉంటుందట. అలాగే, ఇందులో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చర్మంపై వచ్చే దురద, మంటను తగ్గిస్తాయట. హెయిర్ రిన్స్ : రోజ్‌వాటర్‌లో తేమను అందించే గుణాలు జుట్టుకు మంచి కండిషనర్‌లా పనిచేస్తుదంటున్నారు నిపుణులు. ఇది మాడుపై దురదను తగ్గించడానికి, చుండ్రును అరికట్టడానికి, సహాయపడుతుందని చెబుతున్నారు. జుట్టు సహజసిద్ధమైన కండిషనింగ్ గుణాలు జుట్టు ఆరోగ్యానికి మేలు చేస్తాయట. ఈ క్రమంలో జుట్టు కోసం వాడే షాంపూ లేదా కండిషనర్?లో కొన్ని చుక్కల రోజ్?వాటర్? కలుపుకొంటే సరిపోతుందని నిపుణులు సూచిస్తున్నారు. లేకుంటే గులాబీ రేకల పేస్ట్‌ను జుట్టుకు, కుదుళ్లకు పట్టించి, 10-15 నిమిషాల తర్వాత తలస్నానం చేస్తే జుట్టు ఆరోగ్యం మెరుగుపడే అవకాశం ఉందట. సహజమైన మేకప్ రిమూవర్‌గా : రోజ్?వాటర్ చాలా సున్నితమైనది. చర్మానికి ఎటువంటి హాని చేయదు. కాబట్టి, ఇది ఒక ప్రభావవంతమైన మేకప్ రిమూవర్?గా పనిచేస్తుందంటున్నారు నిపుణులు. ఒక కాటన్ ప్యాడ్‌ను రోజ్ వాటర్‌లో ముంచి, ముఖంపై మెల్లగా తుడుస్తూ మేకప్‌ను సులభంగా తొలగించవచ్చుట. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# వేసవిలో పచ్చి మామిడి కాయలు తింటే కలిగే అద్భుతమైన ప్రయోజనాలు మీకు తెలుసా?




పచ్చి మామిడి పేరు వినగానే నోరూరిపోతుంది. మామిడి పన్నా, మామిడి చట్నీ వంటి రుచికరమైన వంటకాలు దీని ద్వారా తయారు చేస్తారు. కానీ పచ్చి మామిడిలో ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు చాలా మందికి పూర్తిగా తెలియవు. పచ్చి మామిడికాయ తినడం తినడం వల్ల కలిగే లాభాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. వేసవి సీజన్ రాగానే మామిడి () ప్రియుల ఆనందానికి హద్దులు ఉండవు. వేసవి ప్రారంభం కాగానే పచ్చి మామిడికాయలు మార్కెట్‌లో కనిపించడం మొదలవుతుంది. మామిడిని "పండ్ల రాజు"గా పిలుస్తారు. అందుకే దాని కోసం ఏడాది పొడవునా ఎదురుచూస్తారు. ముఖ్యంగా ఏప్రిల్‌లో పచ్చి మామిడికాయలు విరివిగా లభిస్తాయి. అయితే, పచ్చి మామిడి రుచి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ప్రతి కాలానికి అనుగుణంగా లభించే ఆహారాలను తినడం మన శరీరానికి చాలా అవసరం. అయితే, ఏ ఆహారమైనా పరిమితంగా తీసుకోవడం మంచిది. సమస్యలను తగ్గిస్తుంది. 3. రోగనిరోధక శక్తి పెంపు.. విటమిన్‌జ సమృద్ధిగా ఉండడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. వేసవిలో రోగనిరోధక శక్తి పెంపు.. విటమిన్ జ సమృద్ధిగా ఉండడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. వేసవిలో వచ్చే వ్యాధులను దూరం చేస్తుంది. 4. బరువు నియంత్రణ.. పండిన మామిడితో పోలిస్తే పచ్చి మామిడిలో చక్కెర, కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది మెటాబాలిజాన్ని పెంచి బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

4. బరువు నియంత్రణ.. పండిన మామిడితో పోలిస్తే పచ్చి మామిడిలో చక్కెర, కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది మెటాబాలిజాన్ని పెంచి బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

5. కాలేయం, దంతాల ఆరోగ్యం.. కాలేయాన్ని శుభ్రపరచడంలో సహాయపడుతుంది. అలాగే చిగుళ్ల నుంచి రక్తస్రావం, నోటి దుర్వాసన వంటి సమస్యలను తగ్గిస్తుంది. జాగ్రత్తలు: పచ్చి మామిడికాయలు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ, వాటిని పరిమితంగా మాత్రమే తినాలి. ఎక్కువగా తింటే కడుపు నొప్పి, గొంతు నొప్పి వంటి సమస్యలు రావచ్చు. నెయ్యి లేదా కొద్దిగా ఉప్పుతో తీసుకుంటే మరింత ప్రయోజనం ఉంటుంది. మొత్తంగా, పచ్చి మామిడి వేసవిలో శరీరానికి సహజమైన శక్తిని అందించే ఒక అద్భుతమైన ఆహారం. 5. కాలేయం, దంతాల ఆరోగ్యం.. కాలేయాన్ని శుభ్రపరచడంలో సహాయపడుతుంది. అలాగే చిగుళ్ల నుంచి రక్తస్రావం, నోటి దుర్వాసన వంటి సమస్యలను తగ్గిస్తుంది. జాగ్రత్తలు: పచ్చి మామిడికాయలు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ, వాటిని పరిమితంగా మాత్రమే తినాలి. ఎక్కువగా తింటే కడుపు నొప్పి, గొంతు నొప్పి వంటి సమస్యలు రావచ్చు. నెయ్యి లేదా కొద్దిగా ఉప్పుతో తీసుకుంటే మరింత ప్రయోజనం ఉంటుంది. మొత్తంగా, పచ్చి మామిడి వేసవిలో శరీరానికి సహజమైన శక్తిని అందించే ఒక అద్భుతమైన ఆహారం.

# శ్రీరామ పట్టాభిషేకం విశిష్టత- దీన్ని చూసినా, విన్నా అఖండ ఐశ్వర్యం ఖాయం!

చైత్ర మాసంలో ప్రతి రోజు పండగే! ప్రతి తిథి విశిష్టమైనది! శ్రీరామనవమి రోజు సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించుకున్న తరువాత మరో ముఖ్య ఘట్టాన్ని కూడా అంతే ఉత్సాహంగా జరుపుకోవాలి. అదే శ్రీరామ పట్టాభిషేకం. శ్రీరామనవమి మరుసటి రోజైన చైత్ర శుద్ధ దశమి రోజు శ్రీరాముడు అయోధ్య నగరానికి రాజుగా పట్టాభిషేకం చేసుకుంటాడు. రామాయణంలోని ఈ శుభ ఘట్టాన్ని కూడా అన్ని రామాలయాలలో వేడుకగా జరుపుతారు. ఈ సందర్భంగా ఈ కథనంలో శ్రీరామ పట్టాభిషేక వైభవాన్ని గురించి తెలుసుకుందాం.





### పవిత్ర ఘట్టం శ్రీరామ పట్టాభిషేకం

రామాయణంలోని అత్యంత పవిత్రమైన ఘట్టం రావణ వధ. అనంతరం శ్రీరాముడు సీతా లక్ష్మణ హనుమంతులతో కలిసి అయోధ్యకు తిరిగి వచ్చి పట్టాభిషేకం చేసుకుని రాజుగా బాధ్యతలు స్వీకరిస్తాడు. కలిసి అయోధ్యకు తిరిగి వచ్చి రాజుగా బాధ్యతలు స్వీకరించడాన్ని సూచిస్తుంది. అప్పట్లో ఈ సంతోషకరమైన వేడుకను అయోధ్య వాసులు, ఋషులు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. శ్రీరామ పట్టాభిషేకానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. నంది గ్రామానికి చేరుకున్న శ్రీరాముడు వాల్మీకి రామాయణంలో యుద్ధకాండలో చివరగా శ్రీరామ పట్టాభిషేకం గురించిన ప్రస్తావన ఉంటుంది. 14 సంవత్సరాల అరణ్యవాసం పూర్తి చేసుకున్న శ్రీరాముడు తిరిగి అయోధ్యకు వస్తున్నాడన్న సంగతి తెలిసి అయోధ్య వాసులు పరుగు పరుగున నంది గ్రామానికి చేరుకున్నారు. రాముడు సీతా లక్ష్మణ సమేతంగా, హనుమంత, సుగ్రీవునితో పాటు అపారమైన వానర సైన్యం వెంటరాగా, తన మిత్రుడైన విభీషణుడితో కలిసి పుష్పక విమానాన్ని దిగుతాడు.

### అన్నదమ్ముల అనుబంధం

భరతుని సోదర ప్రేమ పుష్పక విమానం నుంచి దిగుతున్న అన్నగారిని చూడగానే భరతుడు పరుగు పరుగున వెళ్లి అన్నగారికి పాదుకలు తొడుగుతాడు. శ్రీరాముడు భరతుని ప్రేమతో ఆలింగనం చేసుకుంటాడు. ఇది చూసి సుగ్రీవుడు, విభీషణుడు తమ సోదరులైన వాలి, రావణాసురుని తలచుకుని దుఃఖిస్తారు. అప్పుడు భరతుడు సుగ్రీవుని కౌగలించుకుని 'ఈనాటి నుంచి మనం ఐదుగురం అన్నదమ్ములం సోదరా!' అని ఆప్యాయంగా అంటాడు. అలాగే విభీషణునితో "నీ సహకారంతోనే రాముడు రావణుడిని గెలిచాడు" అని అంటాడు. ఇటు శత్రుఘ్నుడు కూడా సీతారామలక్ష్మణులు పాదాభివందనం చేస్తాడు.

### అయోధ్యకు పయనమైన రాజా రాముడు

పట్టాభిషేకానికి సిద్ధమవుతున్న శ్రీరాముడు ముందుగా భరతుడు, లక్ష్మణుడు, శత్రుఘ్నుడు క్షురకర్మ చేయించుకుని జటలు విసర్జించిన తరువాత రాముడు కూడా జటలు విసర్జించి మంగళ స్నానం చేస్తాడు. శత్రుఘ్నుడు దగ్గరుండి రామలక్ష్మణులకు అలంకారం చేయిస్తాడు. దశరథుని భార్యలు సీతను అలంకరిస్తారు. కౌసల్య వానరుల భార్యలను స్వయంగా అలంకరిస్తుంది. శ్రీరాముడు మంగళప్రదమైన రథం ఎక్కి భరతుడు సారథ్యం చేస్తుండగా, శత్రుఘ్నుడు ఛత్రం పట్టగా, లక్ష్మణ విభీషణులు వింజామరలు వీస్తుండగా, శంఖ దుందుభి నాదాలు మ్రోగుతుండగా అయోధ్యకు బయలుదేరాడు. వానర వీరులంతా మానవ రూపాలు ధరించి శ్రేష్ఠమైన ఏనుగులు ఎక్కారు. సుగ్రీవుడు శత్రుజయం అనే ఏనుగును ఎక్కాడు. ఆకాశం నుంచి దేవతలు ఆశీర్వచనాలు పలికారు.

### ఐదు వందల నదుల నుంచి పవిత్ర జలాలు

నాలుగు దిక్కుల నుంచి పవిత్ర జలాలు రాముడు ముందు తండ్రి గృహానికి చేరుకొని అప్పటికే అక్కడకు చేరుకున్న గురువులకు, పెద్దలకు పాదాభివందనం చేసాడు. సుగ్రీవుని ఆదేశం మేరకు సుషేణుడు తూర్పు సముద్రం నుంచి, ఋషభుడు దక్షిణ సముద్రం నుంచి, గవయుడు పశ్చిమ సముద్రం నుంచి, నలుడు ఉత్తర సముద్రం నుంచి రత్న కలశాలతో పవిత్ర జలాలను తీసుకు వచ్చారు. హనుమంతుడు జాంబవంతుడు ఐదు వందల నదుల నుంచి పవిత్ర జలాలను తీసుకువచ్చారు. శ్రీరామునికి అభిషేకం భరతుడు శ్రీరామ పట్టాభిషేకానికి కావలసిన ఏర్పాట్లన్నీ సిద్ధమయ్యాయని కులగురువు వశిష్టునితో చెప్తాడు.

### వివిధ ఆభరణాలతో రాముడి అలంకరణ

వశిష్ఠుడు సీతారాములను రత్నపీఠం మీద కూర్చోబెట్టాడు. వశిష్ఠుడు, వామదేవుడు, జాబాలి, కాశ్యపుడు, కాత్యాయనుడు, సుయజ్ఞుడు, గౌతముడు, విజయుడు అనే ఎనిమిది మంది పురోహితులు శాస్త్రోక్తంగా రామునికి అభిషేకం చేసారు. పవిత్ర జలాలతో పాటు ఓషధుల రసాలతో కూడా రామునికి అభిషేకం చేసారు. మకుట ధారణ అనంతరం వశిష్ఠుడు ఇక్ష్వాకు వంశపు రాజులు ధరించే అమూల్యమైన బంగారు కిరీటాన్ని రాజ్యసభ మధ్యలో ఉంచి యధావిధిగా పూజించి రాముని శిరసు మీద అలంకరించారు. మిగిలిన ఋత్విక్కులు మహారాజు ధరించే ఇతర ఆభరణాలు రామునికి అలంకరించారు. దేవతల కానుకలు అలా సీతా సమేతంగా పట్టాభిషిక్తుడైన రామునికి శత్రుఘ్నుడు ఛత్రం పట్టాడు. సుగ్రీవుడు, విభీషణుడు వింజామరలు వీచారు. దేవేంద్రుడు వాయుదేవునిచే నూరు పద్మాలున్న బంగారు హారాన్ని రామునికి కానుకగా పంపించాడు. ప్రజలు జయజయధ్వానాలు చేసారు. ఆకాశంలో గంధర్వులు గానం చేయగా, అప్సరసలు నాట్యం చేసారు.

### అపారమైన దానధర్మాలు

ఆ సందర్భంగా శ్రీరాముడు లక్ష గుర్రాలు, అప్పుడే ఈనిన లక్ష గోవులు, వంద ఎద్దులు దానం చేసాడు. ముప్పై కోట్ల బంగారు నాణేలు, ఆభరణాలు, మేలిమి వస్త్రాలు బ్రాహ్మణులకు దానం చేసాడు. సన్నిహితులకు విలువైన కానుకలు పట్టాభిషేకం సందర్భంగా శ్రీరాముడు సూర్యతేజంతో ప్రకాశిస్తున్న స్వర్ణ హారాన్ని సుగ్రీవునికి బహూకరించాడు. రత్నాలు పొదిగిన బంగారు బాహుపురులను అంగదునికి బహూకరించాడు. చంద్ర కిరణాల వంటి కాంతి కలిగిన ముత్యాలహారాన్ని, శ్రేష్టమైన అనేక అలంకారాలను సీతకు అందించాడు.

### హనుమంతునికి సీతమ్మ కానుక

సీత ఆ ముత్యాల హారాన్ని కంఠం నుంచి తీసి రాముని వైపు వానరుల వైపు మార్చి మార్చి చూసింది. సీత అభిమతాన్ని గ్రహించిన రాముడు సీతతో "సీతా! ఎవరిపట్ల నీ మనసు ఎప్పుడూ సంతోషంగా ఉంటుందో, ఎవరికి ఎప్పుడూ తేజస్సు, ధైర్యం, పరాక్రమం, యశస్సు, నేర్పు, సామర్థ్యం, కుశాగ్ర బుద్ధి ఉంటాయో వారికి ఈ హారాన్ని బహుకరించు" అంటాడు. అప్పుడు సీత ఆ హారాన్ని హనుమంతునికి బహుకరిస్తుంది. రాముడు సుగ్రీవుడిని, విభీషణుడిని, వానరవీరులను అనేక కానుకలతో సత్కరించాడు. వారందరు సంతోషించి తమ తమ స్వస్థానాలకు తిరిగి వెళ్లిపోయారు. యజ్ఞయాగాదులు ఇక రాజా రాముడు జనరంజకంగా పరిపాలన చేసాడు. లక్ష్మణునికి యువరాజ పట్టాభిషేకం చేస్తానంటే లక్ష్మణుడు అందుకు అంగీకరించకపోవడంతో భరతునికి యువరాజ పట్టాభిషేకం జరిపించారు. శ్రీరాముడు అనేక పౌండరీక వాజపేయం, ఇంకా అనేక యజ్ఞాలు చేసాడు. భూరి దక్షిణలతో నూరు సార్లు అశ్వమేధ యాగాలు చేసాడు. పదివేల సంవత్సరాలు భూమిని పరిపాలించాడు.

### రామరాజ్యం ఇలా ఉండేది

రామరాజ్యంలో దొంగల భయం, శత్రుభయం ఉండేది కాదు. నెలకు మూడు వానలు పడుతూ భూమి సస్యశ్యామలంగా ఉండేది. చెట్లన్నీ ఫల పుష్పాదులతో నిండి ఉండేవి. రామరాజ్యంలో కరువు కాటకాలు అన్న మాటే ఉండేది కాదు. ప్రజలందరూ ఐకమత్యంతో సంతోషంగా ఉండేవారు. అందుకే వేల సంవత్సరాలు గడిచినా ఇప్పటికి రాజ్యమంటే రామరాజ్యమని, రాజు అంటే శ్రీరాముడే అనే భావం శాశ్వతంగా లోకంలో నిలిచిపోయింది. శ్రీ రామాయణంలోని ఈ పట్టాభిషేక ఘట్టాన్ని భక్తిశ్రద్ధలతో చదివినా, విన్నా ఆలయాల్లో జరిగే పట్టాభిషేకం చూసినా అఖండ ఐశ్వర్యం, అత్యున్నత రాజయోగం, పదవీ యోగాలు చేకూరుతాయన్న ఫలశృతి శ్రీ రామాయణంలో చెప్పబడి ఉంది.

### జై శ్రీరామ్!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం శ్రీరామ పట్టాభిషేకం

# ఐపీఎల్ మ్యాచ్‌లపై నిషేధం ఎత్తేసిన బంగ్లాదేశ్.. తీపి కబురుకు కారణమిదే

ఇండియన్ ప్రీమియర్ లీగ్ సందడికి తెరలేవనున్న వేళ బంగ్లాదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తమదేశంలోని క్రికెట్ అభిమానులకు తీపి కబురు చెబుతూ.. ఐపీఎల్ మ్యాచ్‌లపై నిషేధాన్ని ఎత్తేసింది. భారతదేశంతో దౌత్య సంబంధాలు పునరుద్ధరణలో భాగంగా బంగ్లాదేశ్ కొత్త సర్కార్ ఐపీఎల్ మ్యాచ్‌ల ప్రసారాలకు ఆమోద ముద్ర వేసింది. ఈ విషయాన్ని శనివారం సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ మంత్రి జహీర్ ఉద్దీన్ స్వప్నన్ వెల్లడించారు. భారత్‌తో క్రికెట్ సంబంధాల పునరుద్ధరణకు నిరీక్షిస్తున్న బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆ దిశగా తొలి అడుగు వేసింది. రెహమాన్ తారీఖ్ సారథ్యంలోని కొత్త సర్కార్ ఐపీఎల్ ప్రసారాలపై విధించిన నిషేధాన్ని ఎత్తివేసింది. ఆ దేశ సమాచార శాఖ మంత్రి జహీర్ ఉద్దీన్ స్వప్నన్ ఈ విషయాన్ని అధికారంగా ప్రకటించారు.'ఐపీఎల్ మ్యాచ్‌లను ప్రసారం చేయాలని ఏ ఒక్క టీవీ ఛానెల్ యాజమాన్యం మాకు దరఖాస్తు ఇవ్వలేదు. రాజకీయాలతో క్రికెట్‌ను ముడిపెట్టడం మాకు నచ్చదు. ఐపీఎల్ మ్యాచ్‌ల ప్రసారం అంశాన్ని మేము వాణిజ్య కోణంలో చూస్తున్నాం. ఏ ఛానెల్ వారైనా ఐపీఎల్ మ్యాచ్‌ల ప్రసారాల అనుమతి కోరితే.. మేము అంగీకరిస్తాం. మేము ఎవరినీ ఐపీఎల్ ప్రసారం చేయకుండా అడ్డుకోం. స్టార్ స్పోర్ట్స్ సంస్థ ప్రసారం చేయాలనుకుంటే వారికి అభ్యంతరం చెప్పం. అలాగనీ కచ్చితంగా



ఐపీఎల్ మ్యాచ్‌లను టెలికాస్ట్ చేయాలని మేము ఎవరినీ బలవంతం చేయం' అని మీడియా సమావేశంలో జహీర్ ఉద్దీన్ వెల్లడించారు.
రెహ్మాన్‌పై వేటుకు ప్రతిచర్యగా నిరుడు బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడుల నేపథ్యంలో ఆ దేశ పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌పై బీసీసీఐ వేటు వేసింది. కోల్‌కతా నైట్ రైడర్స్ ఫ్రాంచైజీని ముస్తాఫిజుర్‌ను విడుదల చేయాలని ఆదేశించింది. తమ పేసర్‌ను ఐపీఎల్ నుంచి తప్పించడంపై ఆగ్రహించిన మహమ్మద్ యూనస్ నాయకత్వంలోని బంగ్లాదేశ్ ప్రభుత్వం ఐపీఎల్ మ్యాచ్‌ల ప్రసారాలపై నిషేధం విధించిం ది.అంతేకాదు.. భద్రతా కారణాలతో భారత్‌లో పొట్టి ప్రపంచకప్ ఆడబోమని ఐసీసీకి తేల్చి చెప్పింది బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు. ఐసీసీ బృందం చర్చించినా మాట వినని బంగ్లాదేశ్‌ను టోర్నీ నుంచి తప్పించిన ఐసీసీ ర్యాంకింగ్స్ ఆధారంగా స్కాట్లాండ్‌కు అవకాశమిచ్చింది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నిర్ణయించుకుంది.

## ఐపీఎల్‌కు ధోనీ దూరం.. శాంసన్‌కు భలే ఛాన్స్ దొరికిందిగా


పంతొమ్మిదో సీజన్ ఆరంభానికి ముందే చెన్నై సూపర్ కింగ్స్ (జష్ట్రవఅఖుఱ ాబజూవతీ ఖఱఅస్ట్రం)కు పెద్ద షాక్. తొలి ఎడిషన్ నుంచి సీఎస్కేకు ఆడుతున్న మహేంద్ర సింగ్ ధోనీ మెగా టోర్నీకి దూరం కానున్నాడు. గాయం నుంచి పూర్తిగా కోలుకోని ధోనీ తొలి రెండు వారాలు ఐపీఎల్‌కు అందుబాటులో ఉండడం లేదు. తమ వెటరన్ ఆటగాడు మెగా ఈవెంట్‌కు కొన్ని రోజులు దూరం అవుతున్నాడని శనివారం సీఎస్కే యాజమాన్యం వెల్లడించింది. ధోనీ లేకుండా చెన్నై జట్టు ఐపీఎల్ ఆడనుండడం ఇదే మొదటిసారి కానుంది.
అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికినప్పటి నుంచి పూర్తిగా ఐపీఎల్‌కే అంకితమైన మహేంద్ర సింగ్ ధోనీ తొలిసారి టోర్నీకి దూరమవుతున్నాడు. ఆరంభ సీజన్ నుంచి బ్రేక్ లేకుండా ఆడుతున్న తాలా ఈసారి కొన్ని మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడు. గత



సీజన్ ఫైనల్లో మోకాలి గాయంతోనే ఆడిన ధోనీ అనంతరం సర్జరీ చేయించుకున్నాడు. ఈ గాయం నుంచి కోలుకున్నా.. కండరాల గాయం ధోనీని వెంటాడింది. దాంతో, అతడికి విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు. అందుకే రెండు వారాలు సీఎస్కే మ్యాచ్‌లకు ధోనీ దూరం కానున్నాడు.పంతొమ్మిదో ఎడిషన్ తొలి మ్యాచ్‌లో మార్చి 30న రాజస్థాన్ రాయల్స్‌తో సీఎస్కే తలపడనుంది.

## సన్‌రైజర్స్‌కు అచ్చిరాని ఆరంభ మ్యాచ్.. వైల్డ్ ఫైర్ ఆటతో ఆర్సీబీని ఓడిస్తారా

ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్ ఆరంభ పోరు మరికొన్ని గంటల్లో మొదలవ్వనుంది. చిన్నస్వామి స్టేడియం వేదికగా రాత్రి 7:30 గంటలకు ఆతిథ్య రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సన్‌రైజర్స్ హైదరాబాద్ ఢీ కొట్టనుంది. అభిమానులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ మ్యాచ్ లో ఇరుజట్లు విజయంపై కన్నేయగా.. రికార్డులు మాత్రం ఆరెంజ్ ఆర్మీ తడబాటును గుర్తు చేస్తున్నాయి. గత ఐదు సీజన్లలో సన్‌రైజర్స్‌కు ఆరంభ పోరు అచ్చిరావడం లేదు. ఏకంగా నాలుగు మ్యాచుల్లో హైదరాబాద్ జట్టు ఓటమి పాలైంది.ఐపీఎల్ చరిత్రలో రికార్డు



స్కోర్ కొట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్ సీజన్ సీజన్‌కు రాటుదేలుతోంది. వైల్డ్ ఫైర్ ఆటతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించే ఆరెంజ్ ఆర్మీని ఒక బలహీనత వెంటాడుతోంది. ఐపీఎల్ సీజన్ ఆరంభ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ జట్టు చతికిలపడుతోంది. పద్దెనిమిదో ఎడిషన్‌లో విజయం మినహా.. అంతకు ముందరి నాలుగు సీజన్లలోనూ ఓపెనింగ్ మ్యాచ్‌లో ఓటమే ఎదురైంది.మరోవైపు బెంగళూరు జట్టుది కూడా దాదాపు అదే కథ. ఐదు సీజన్లలో ఆ జట్టు మూడేసి విజయాలు, రెండు ఓటములతో హైదరాబాద్ కంటే మెరుగ్గానే ఉంది. ఈసారి డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో ఆడుతున్న ఆర్సీబీకి చెక్ పెట్టాలంటే ఇషాన్ కిషన్ సేనరెచ్చిపోవాలి.

## బంగ్లాదేశ్ యూటర్న్-ప్రభుత్వం కీలక నిర్ణయం

బంగ్లాదేశ్ లో గతంలో హిందువుల హత్యలకు నిరసనగా ఆ దేశ బౌలర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్ ను ఐపీఎల్ 2026 నుంచి తప్పిస్తూ బీసీసీఐ నిర్ణయం తీసుకుంది. దీంతో బంగ్లాదేశ్ ఈ టోర్నీని తమ దేశంలో ప్రత్యక్ష ప్రసారం చేయరాదని బంగ్లాదేశ్ నిర్ణయించింది. దీంతో పాటు భారత్ లో జరిగే టీ20 వరల్డ్ కప్ మ్యాచ్ లను సైతం బహిష్కరించింది. కానీ ఇప్పుడు పరిస్థితుల్లో మార్పు వచ్చింది. దీంతో బంగ్లాదేశ్ ప్రభుత్వం యూటర్న్ తీసుకుంది.ఈ ఏడాది ఆరంభంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రసారాలను నిషేధించిన బంగ్లాదేశ్.. ఈ సీజన్‌లో లీగ్‌పై విధించిన పూర్తిస్థాయి నిషేధాన్ని ఎత్తివేసింది. ఈ విషయాన్ని ఆ దేశ సమాచార, ప్రసార శాఖ మంత్రి జహీర్ ఉద్దీన్ స్వపన్ ఇవాళ



మీడియాకు వెల్లడించారు. దీంతో బంగ్లాదేశ్ లో ఐపీఎల్ ప్రత్యక్ష ప్రసారాలకు మార్గం సుగమం అయింది. ఇవాళ్టి నుంచి ఐపీఎల్ టోర్నీ ప్రారంభమవుతున్న నేపథ్యంలో బంగ్లా ప్రభుత్వ నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఐపీఎల్ వేళ అభిమానులకు బంపరాఫర్.. ఒక్క కండీషన్‌తో ఆటోలో ఉచిత ప్రయాణం




క్రికెట్ అభిమానులకు వినోదం పంచేందుకు ఇండియన్ ప్రీమియర్ లీగ సిద్ధమైంది. చిన్నస్వామి స్టేడియంలో పంతొమ్మిదో సీజన్ ఆరంభ మ్యాచ్‌తో క్రీడా సంబురానికి తెరలేవనుంది. దాంతో, అభిమానులు భారీగా చిన్నస్వామికి చేరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో బెంగళూరు ఆటోవాలాలు అభిమానులకు బంపరాఫర్ ప్రకటించారు. ఐపీఎల్ క్రేజ్‌కు తమవంతు ప్రచారం కల్పించాలనే ఉద్దేశంతో ఆర్సీబీ జెర్సీ వేసుకున్న వాళ్లకు ఆటోలో ప్రయాణం ఉచితమని చెబుతున్నారు.ఐపీఎల్ ఆరంభ పోరుతో చిన్నస్వామి స్టేడియంలో మళ్లీ క్రికెట్ సందడి మొదలవ్వనుంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఆడుతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మరోసారి టైటిల్ పట్టేయాలనే కసితో ఉంది. ఆ జట్టు అభిమానులు సైతం ఈసాలా కప్ నమదే అంటున్నారు. బెంగళూరు ఆటోవాలాలు అయితే.. ఆర్సీబీ అభిమానులకు అదిరే ఆఫర్ ఇచ్చారు.
'ఈరోజు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్ ఉంది. ఆర్సీబీ జెర్సీ వేసుకుంటే మీరు ఉచితంగా ఆటోలో ప్రయాణించవచ్చు. ఈసాలా కప్ నమదు ఆర్సీబీ 2.0. ఎల్లప్పుడూ ఆర్సీబీ అభిమానులం' అని రాసున్న కాగితంను తమ సీటు వెనకాల అతికించారు కొందరు ఆటో డ్రైవర్లు. మహికా జాదవ్ అనే ట్విట్టర్ యూజర్ పెట్టిన ఫొటోప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతోంది. నిర్మాణపరమైన మార్పులతో కొత్త హంగులు దిద్దుకున్న చిన్నస్వామి స్టేడియంలో రాత్రి 7:00 గంటలకు టాస్, అనంతరం 30 నిమిషాలకు ఆర్సీబీ, సన్‌రైజర్స్ మ్యాచ్ జరుగనుంది.

## 300 లోడింగ్.. చేసేది ఆ జట్లే: టీమిండియా లెజెండర్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ నేడు బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో ప్రారంభం కాబోతోంది. డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ) ను సన్‌రైజర్స్ హైదరాబాద్ ఢీకొట్టనుంది. రజత్ పటిదార్ సారథ్యంలో తొలి టైటిల్ గెలవడంతో ఆర్సీబీ ఆత్మవిశ్వాసంతో ఉంది. విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్, టిమ్ డేవిడ్ వంటి బలమైన బ్యాటింగ్ లైనప్‌తో వారికి శుభారంభం పట్ల నమ్మకం ఉంది.ఇషాన్ కిషన్ సారథ్యంలోని సన్‌రైజర్స్ హైదరా బాద్ భిన్నమైన సవాల్‌ను ఎదుర్కొంటో ంది. బ్యాటింగ్ దూకుడుగా ఉన్నా, పాట్ కమిన్స్ లేకపోవడం బౌలింగ్‌ను బలహీ నపడింది. జోష్ హేజిల్‌వుడ్ వంటి కీలక బౌలర్లు లేని ఆర్సీబీని ఎదుర్కోవడానికి ఇషాన్ కిషన్ ఎలాంటి వ్యూహాలు పన్నుతాడనే విషయ ంపైనే గెలుపు ఆధారపడివుంది.రజత్ పటిదార్ గత ఐపీఎల్ లో ఫాఫ్ డుప్లెసిస్ స్థానంలో కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టాడు. తొలి సీజన్‌లోనే ఆర్సీబీని విజేతగా నిలిపాడు. 16 మ్యాచ్‌లలో 11 విజయాలు, 5 ఓటములు అతని ఖాతాలో



ఉన్నాయి. గెలుపు శాతం 68.75. కెప్టెన్ గా ఇషాన్ కిషన్ కు లో ఇదే తొలి సీజన్. అతనికి నాయకత్వం కొత్తేమీ కాదు. గత ఏడాది తాను సార థ్యాన్ని వహించిన జార్ఖండ్‌కు తొలి సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీని అందించిన అనుభవం అతనికి ఉంది.ఈ నేపథ్యంలో మాజీ భారత ఆల్‌రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈసారి ఐపీఎల్‌లో 300 పరుగుల మార్క్‌ను దాటడం ఖాయమని అన్నారు. తన యూట్యూబ్ ఛానల్ లో మాట్లాడారు. విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్, ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ వంటి విధ్వంసకర బ్యాటర్లున్న రాయల్ ఛాలెంజర్స్, సన్ రైజర్స్ జట్లు గతంలో 250కి పైగా పరుగులు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.బ్యాటింగ్‌కు అనుకూలించే పిచ్, విధ్వంసకర బ్యాటింగ్ లైనప్, బలహీనమైన బౌలింగ్ యూనిట్లు దీనికి కారణమౌతాయని అభిప్రాయపడ్డారు. ఈ సీజన్ లో మిషన్ 300 నిజంగా సాకారమవుతుందని, కొన్ని జట్ల బ్యాటింగ్, బౌలింగ్ లైనప్‌లను చూశానని, అవి ఆశించిన స్థాయిలో లేవని, పిచ్‌లు సహకరిస్తే ఆయా జట్ల మీద ప్రత్యర్థులు 300 పరుగులు స్కోరు అయ్యే అవకాశాలు ఉన్నాయని అశ్విన్ స్పష్టం చేశారు.ఐపీఎల్ చరిత్రలో ఇప్పటి వరకు 12 సార్లు 250కి పైగా స్కోర్లు నమోదయ్యాయి. గత సీజన్‌లో ఎస్ఆర్‌హెచ్ రెండు సార్లు 250కి పైగా పరుగులు చేసింది. హైదరాబాద్‌లో రాజస్థాన్ రాయల్స్ పై ఇషాన్ కిషన్ సెంచరీతో 286/6, ఢిల్లీలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హెన్రిక్ క్లాసెన్ 39 బంతుల్లో 105 (నాటౌట్) పరుగులతో 278/3 స్కోరు చేసింది. ఇప్పుడు కూడా సన్ రైజర్స్ హైదరాబాద్ అదే అశ్విన్ అంచనా వేశారు.

# ఏదో తేడాగా ఉందేంటి


ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ నేడు బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో ప్రారంభం కాబోతోంది. డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సన్‌రైజర్స్ హైదరాబాద్ ఢీకొట్టనుంది. రజత్ పటిదార్ సారథ్యంలో తొలి టైటిల్ గెలవడంతో ఆర్సీబీ ఆత్మవిశ్వాసంతో ఉంది. విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్, టిమ్ డేవిడ్ వంటి బలమైన బ్యాటింగ్ లైనప్‌తో వారికి శుభారంభం పట్ల నమ్మకం ఉంది.ఇషాన్ కిషన్ సారథ్యంలోని సన్‌రైజర్స్ హైదరాబాద్ భిన్నమైన సవాల్‌ను ఎదుర్కొంటోంది. బ్యాటింగ్ దూకుడుగా ఉన్నా, పాట్ కమిన్స్ లేకపోవడం బౌలింగ్‌ను బలహీనపడింది. జోష్ హేజిల్‌వుడ్ వంటి కీలక బౌలర్లు లేని ఆర్సీబీని ఎదుర్కోవడానికి ఇషాన్ కిషన్ ఎలాంటి వ్యూహాలు పన్నుతాడనే విషయంపైనే గెలుపు ఆధారపడివుంది.రజత్ పటిదార్ గత ఐపీఎల్ లో ఫాఫ్ డుప్లెసిస్ స్థానంలో కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టాడు. తొలి సీజన్‌లోనే ఆర్సీబీని విజేతగా నిలిపాడు. 16 మ్యాచ్‌లలో 11 విజయాలు, 5 ఓటములు అతని ఖాతాలో ఉన్నాయి. గెలుపు శాతం 68.75.కెప్టెన్ గా ఇషాన్ కిషన్ కు లో ఇదే తొలి సీజన్. అతనికి నాయకత్వం కొత్తేమీ కాదు. గత ఏడాది తాను సారథ్యాన్ని వహించిన జార్ఖండ్‌కు తొలి సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీని అందించిన అనుభవం అతనికి ఉంది.గాయం నుంచి కోలుకుంటూ, జోష్ హేజిల్‌వుడ్, యష్ దయాల్ లేకపోవడం వల్ల పేస్ యూనిట్‌లో లోటు స్పష్టం. దీంతో భువనేశ్వర్



కుమార్, కృనాల్ పాండ్యా, సుయాష్ శర్మ అదనపు బౌలింగ్ బాధ్యతలు మోయనున్నారు. ఆర్సీబీకి అతిపెద్ద బలం మెరుపు బ్యాటింగ్. విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్, టిమ్ డేవిడ్, జాకబ్ బెథెల్ వంటి బ్యాటర్లతో కూడిన లైనప్‌తో ప్రత్యర్థులను చిత్తు చేసే సత్తా ఉంది.
రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తుదిజట్టులో.. ఫిల్ సాల్ట్, విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్, రజత్ పాటిదార్ (కెప్టెన్), జాకబ్ బెథెల్, టిమ్ డేవిడ్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, జాకబ్ డఫ్ఫీ, రసిఖ్ దార్ ఆడే అవకాశం ఉంది.
సన్‌రైజర్స్ హైదరాబాద్ లో కూడా గాయాల బెడద లేకపోలేదు. బౌలింగ్ విభాగంలో బలహీనంగానే కనిపిస్తోంది. రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్ అందుబాటులో లేకపోవడంతో ప్రారంభ మ్యాచ్ లకు మైనస్ పాయింట్. ఇది బౌలింగ్ సమతుల్యతను దెబ్బతీస్తోంది. బ్యాటింగ్-ఫ్రెండ్లీ చిన్నస్వామి పిచ్‌పై జయదేవ్ ఉనద్కత్, హర్షల్ పటేల్, బ్రైడన్ కార్సె ఎలా రాణిస్తారనేది ఆ జట్టు ముందున్న హర్డిల్.బ్యాటింగ్‌లో ఆర్సీబీకి దీటుగా నిలిచే సత్తా ఉంది సన్ రైజర్స్ కు. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్ వంటి బలమైన బ్యాటింగ్ కోర్.. ఈ మ్యాచ్‌ను అధిక స్కోరు పోరుగా మార్చగలదు.సన్‌రైజర్స్ హైదరాబాద్ తుదిజట్టులో.. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ (కెప్టెన్/వి.కీ.), హెన్రిచ్ క్లాసెన్, లియామ్ లివింగ్‌స్టోన్, నితీష్ కుమార్ రెడ్డి, అనికేత్ వర్మ, హర్ష్ దూబే, జయదేవ్ ఉనద్కత్, హర్షల్ పటేల్, జీషన్ అన్సారీ ఆడొచ్చు. బౌలింగ్ డెప్త్ తక్కువగా ఉన్న ఇరు జట్లలో బెంగళూరు పరిస్థితులను ఏ బ్యాటింగ్ లైనప్ మెరుగ్గా సద్వినియోగం చేసుకుంటుంది అనే దానిపైనే ఈ తొలి మ్యాచ్ ఫలితం ఆధారపడి ఉంటుంది.

## ఫ్యాన్స్ కు బిగ్ షాక్ - మ్యాచులకు దూరంగా ధోనీ, జూఖ అధికారిక ప్రకటన

అభిమానులంతా ఆతృతగా ఎదురుచూస్తున్న ఐపీఎల్‌కు రంగం సిద్ధమైంది. శనివారం ఆరంభమయ్యే 19వ సీజన్ మే 31 వరకు జరుగనుంది. మొత్తంగా 10 జట్లు లీగ్‌లో తలప డనుండగా, 74 మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఇందులో 4 ప్లేఆఫ్స్ ఉంటాయి. చిన్నస్వామి స్టేడియంలో జరిగే ఆరంభ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెం జర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడనున్నాయి. అయితే, జూఖ స్టార్ ప్లేయర్, మిస్టర్ కూల్ మహేంద్ర సింగ్ ధోనీ ప్రారంభ మ్యాచ్‌లకు దూరం కానున్నాడు.
ఐపీఎల్ 2026 సమరం మరి కాసేపట్లో ప్రారంభం కానుంది. ఈ సారి జరిగే ఐపీఎల్ పైన అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. అయితే, ప్రారంభం రోజునే క్రికెట్ ఫ్యాన్స్ షాకింగ్ న్యూస్. జూఖ స్టార్ ప్లేయర్, మిస్టర్ కూల్ మహేంద్ర సింగ్ ధోనీ ప్రారంభ మ్యాచ్‌లకు దూరంగా ఉండనున్నారు. సీఎస్కే యాజమాన్యం ఈ మేరకు అధికారికంగా ప్రకటన చేసింది. టీం మేనేజ్ మెంట్ వెల్లడించిన సమాచారం మేరకు ధోనీ ప్రాక్టీసు సెషన్ లో గాయానికి గురయ్యాడు. ఈ గాయం కారణంగా కనీసం తొలి రెండు వారాల పాటు మ్యాచులకు దూరంగా ఉండనున్నాడు. దీంతో సీజన్ ఆరంభంలోనే చెన్నై జట్టు పెద్ద పరీక్షను ఎదుర్కొనాల్సి వస్తోంది. ధోనీకి ఇదే చివరి ఐపీఎల్ అని ప్రచారం సాగుతున్న వేళ.. దాదాపు రెండు వారాల పాటు ధోనీ లేకుండానే చెన్నై టీం కీలక మ్యాచులు ఆడాల్సి ఉంటుంది.ధోనీ కోసం క్రికెట్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా వేచి చూస్తున్నారు. మ్యాచ్ చివరి క్షణాల్లో ఆటను పూర్తిగా మార్చేసే శక్తి ధోనీ సొంతం.



అలాంటి ప్లేయర్ లేకపోవడం జట్టుకు ఖచ్చితంగా లోటే. అయితే ఇదే టైమ్‌ను అవకాశంగా మార్చుకునేందుకు జట్టులోని యువ ఆటగాళ్లు సిద్ధమవుతున్నారు. మిస్టర్ కూల్ త్వరగా కంబ్యాక్ ఇవ్వాలని అభిమానులకు కోరకుంటున్నారు. కొద్ది రోజులుగా ధోనీ ఈ ఐపీఎల్ లో ఆడటం పైన సందేహాలు నెలకున్నాయి. ప్రాక్టీసు సెషన్ లోనూ ధోనీ కొంత అసౌకర్యం గా కనిపించారు. చురుగ్గా ఉండే ఎంఎస్ ధోనీ ఇలా కుంటుతూ కనిపించడం ఫ్యాన్స్‌ను ఆందోళనకు గురిచేస్తోంది.
గత కొన్ని సీజన్ల నుంచి ఎంఎస్ ధోనీ తన ఫిట్‌నెస్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. అందుకే ధోనీ బ్యాటింగ్ ఆర్డర్‌లో కూడా చివర్లో ఫినిషర్‌గా వస్తున్నాడు. కాగా, ఇప్పుడు ఐపీఎల్ ప్రారంభానికి కొన్ని గంటల ముందు చెన్నై యాజమాన్యం ధోనీ రెండు వారాల పాటు ఐపీఎల్ మ్యాచులకు దూరంగా ఉంటారని అధికారికంగా ప్రకటించటం.. ఫ్యాన్స్ కు షాకింగ్ గా మారింది. ధోనీ త్వరగా తిరిగి జట్టులోకి రావాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# రామ్‌చరణ్ నా ప్రాణం కంటే ఎక్కువ: అల్లు అర్జున్

మెగాస్టార్ చిరంజీవి వారసుడిగా అడుగుపెట్టినా, తనకంటూ ఒక ప్రత్యేకమైన సామ్రా జ్యాన్ని నిర్మించుకున్న 'ఐకాన్ స్టార్' అల్లు అర్జున్ ప్రస్థానం ఇప్పుడు జాతీయ స్థాయి కి చేరింది. ముఖ్యంగా 'పుష్ప' చిత్రంతో ఉత్తరా దిని ఊపేసిన బన్నీ, అక్కడ ఒక స్టార్ హీరోగా సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు. ఇటువంటి తరుణంలో ఆయన మనసులో ఉన్న అభిమాన హీరో ఎవరు అనే విషయం గురించి తెలుసుకుందాం. విషయాలు ఇప్పుడు మళ్ళీ చర్చకు వస్తున్నాయి. ఒక పాత వీడియోలో అల్లు అర్జున్ ఈ విషయాన్ని చెప్పారు.
బన్నీ చేసిన వ్యాఖ్యలు వైరల్అల్లు అర్జున్ వ్యక్తి త్వంలో, డ్యాన్స్‌లో, నటనలో మెగాస్టార్ చిరం జీవి ఛాయలు స్పష్టంగా కనిపిస్తాయి. చిన్నప్పటి నుంచి చిరంజీవి సినిమాలను చూస్తూ, ఆయన మేనరిజమ్స్‌ను ఒంటబట్టించుకున్న బన్నీకి మెగాస్టారే సర్వస్వం. చైల్డ్ ఆర్టిస్ట్‌గా చిరంజీవి సినిమాల్లో కనిపించిన దగ్గరి నుండి నేడు



గ్లోబల్ స్టార్‌గా ఎదిగే వరకు, తన ప్రతి విజయాన్ని మెగాస్టార్‌కే అంకితం ఇస్తూ వచ్చారు బన్నీ. సాధారణంగా పవన్ కళ్యాణ్ అంటే అల్లు అర్జున్ కు ఉన్న గౌరవం అందరికీ తెలిసిందే. కానీ, మెగాస్టార్ తర్వాత బన్నీ అంతలా ప్రేమించే, ఆరాధించే మరో హీరో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్. గతంలో ఒక వేదికపై బన్నీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో మళ్ళీ వైరల్ అవుతున్నాయి. 'రామ్ చరణ్ నా ప్రాణం.. నా ప్రాణం కంటే ఎక్కువ.. నేను ఒక హీరోగా కాకుండా, ఒక అభిమానిగా చెబుతున్నా.. చరణ్ నంబర్ వన్ స్థానంలో ఉండాలని కోరుకునే మొదటి వ్యక్తిని నేనే' అని బన్నీ ఎంతో ఆవేశంగా, ఆప్యాయంగా చెప్పుకొచ్చారు.పవన్ కళ్యాణ్ గురించి ప్రస్తావిస్తూ.. 'ఆయన చూడని రేంజ్ లేదు, ఆయన స్థాయి అందరికీ తెలుసు. ఇప్పుడు ఆ స్థాయికి చరణ్ వెళ్తున్నాడు, వెళ్లాలి కూడా. రాబోయే 25 ఏళ్లు చరణ్ ఒక ధ్రువతారలా వెలగాలని కోరుకుంటున్నాను' అని అల్లు అర్జున్ చేసిన వ్యాఖ్యలు వారిద్దరి మధ్య ఉన్న విడదీయరాని బంధానికి నిదర్శనం. కొన్నాళ్లుగా మెగా-అల్లు కుటుంబాల మధ్య గ్యాప్ వచ్చిందని, ఎన్నికల సమయంలో జరిగిన పరిణామాలు దూరాన్ని పెంచాయని పుకార్లు షికార్లు చేశాయి. అయితే, ఇటీవల జరిగిన అల్లు శిరీష్ వివాహ వేడుకల్లో చరణ్, బన్నీ ఇద్దరూ ఎంతో క్లోజ్‌గా మెలిగి, సరదాగా ముచ్చటించుకుంటూ కనిపించారు. ఈ దృశ్యాలు చూశాక ఊపిరి పీల్చుకున్నారు.

# 'ధురంధర్2' హిట్ అయినా.. రాబోయే బాక్సాఫీస్ తుఫానులన్నీ తెలుగు సినిమాలవే

'ధురంధర్' సంచలన విజయం సాధించడంతో సంతోషపడుతున్న బాలీవుడ్ పెద్దలకు మళ్లీ నిరాశే మిగలనుంది. ఎందుకంటే రాబోయే కాలంలో బాలీవుడ్ నుంచి బ్లాక్ బస్టర్ కొట్టే సినిమాలేవీ కనుచూపుమేరలో కనపడటంలేదు. అన్నీ తెలుగు పాన్ ఇండియా సినిమాల హవానే కనపడుతోంది. కాకపోతే ధురంధర్2 అనేది బాలీవుడ్ పరువు కాపాడిందని చెప్పొచ్చు. భవిష్యత్తును పరిశీలిస్తే మాత్రం భారతీయ సినిమా గమనాన్ని నిర్దేశించేది మన టాలీవుడ్ మాత్రమేనని స్పష్టమవుతోంది. కనుచూపు మేరలో హిందీ పరిశ్రమ నుండి 'ధురంధర్' స్థాయి పోటీ ఇచ్చే సినిమాలు ఏవీ కనపడ టంలేదు. ఒక్క టాలీవుడ్ మినహా.బాక్సాఫీస్ తుఫానులన్నీ తెలుగువే!రాబోయే మూడేళ్ల క్యాలెండర్‌ను గమనిస్తే, ప్రేక్షకుల్లో అత్యంత ఆసక్తిని




రేకెత్తిస్తున్న టాప్-10 సినిమాల్లో అత్యధికం మన తెలుగువే ఉండటం విశేషం. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న 'పెద్ది' గ్లింప్స్‌తోనే అంచనాలను ఆకాశానికి తీసుకెళ్లింది. దీనికి తోడు చరణ్ - సుకుమార్ కాంబోలో రాబోయే ప్రాజెక్ట్ 'రంగస్థలం' మ్యాజిక్‌ను రిపీట్ చేస్తుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. అటు ప్రభాస్ - సందీప్ రెడ్డి వంగా కలయికలో 'స్పిరిట్' పై ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇది ఇండియన్ సినిమా రికార్డులను తిరగరాయడం ఖాయంగా కనిపిస్తోంది.కేవలం కమర్షియల్ మాస్ సినిమాలు మాత్రమే కాదు, వైవిధ్యమైన ప్రయోగాలతో కూడా తెలుగు దర్శకులు బాలీవుడ్‌ను వెనక్కి నెట్టేస్తున్నారు. మహేష్ బాబు - రాజమౌళి కాంబోలో 2027 ఏప్రిల్ లో రాబోతున్న వారణాసి 120 సినిమాల్లో విడుదల కాబోతోంది. ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కలయికలో రాబోయే 'డ్రాగన్', ప్రభాస్ 'ఫౌజి', కల్కి2 వంటి చిత్రాలు జాతీయ స్థాయిలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. ఇక ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, మాస్ డైరెక్టర్ అట్లీ కలయికలో రాబోయే సినిమాపై భారీ అంచనాలున్నాయి.

# శ్రీలంక సివిల్ వార్ నేపథ్యంలో నవీన్ చంద్ర 'నీలిర'.. ఆకట్టుకుంటున్న ట్రైలర్

తమిళ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు సమర్పణలో, నవీన్ చంద్ర, సనంత్ ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కిన చిత్రం 'నీలిర'. ఈ చిత్రం ఏప్రిల్ 03న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే..1988 నాటి శ్రీలంక అంతర్యుద్ధం నేపథ్యంలో సాగే చిత్రమని తెలుస్తుంది. కథ ఒక సందడిగా సాగే వివాహ వేడుకతో మొదలై, ఒక్కసారిగా యుద్ధం సృష్టించిన బీభత్సం వైపు మళ్లుతుంది. మారణ హోమం మధ్య ఒక కుటుంబం ఎదుర్కొన్న ప్రాణభయం, మనుగడ కోసం వారు పడ్డ ఆవేదన మరియు అణచివేతకు వ్యతిరేకంగా చేసిన పోరాటాన్ని దర్శకుడు సోమీధరన్ వెండితెరపై అత్యంత సహజంగా ఆవిష్కరించారు.ఈ సినిమాలో నవీన్ చంద్ర తన నటనతో ఆకట్టుకోగా, సనంత్, రూప కొడువాయూర్ మరియు కపిల వేణు తమ పాత్రల్లో ఒదిగిపోయారు. 'ఖ' అందించిన




నేపథ్య సంగీతం ఈ యుద్ధ వాతావరణానికి మరింత బలాన్ని చేకూర్చింది. స్టోన్ బెంచ్ ఫిలిమ్స్ పతాకంపై కార్తికేయన్ సంతానం, కార్తీక్ సుబ్బరాజు నిర్మించిన ఈ చిత్రాన్ని రానా దగ్గుబాటికి చెందిన స్పిరిట్ మీడియా సమర్పిస్తోంది. ఇటీవల జరిగిన సినిమా వేడుకకు వెట్రి మారన్, లోకేష్ కనగరాజ్ మరి యు ఏఆర్ మురుగదాస్ వంటి దిగ్గజ దర్శకులు హాజరై, యుద్ధం వెనుక ఉన్న సామాన్య మనుషుల బాధలను ఈ సినిమా ప్రశంసించారు.

# పెళ్లి తర్వాత కూడా తగ్గని జోరు...


## పాన్ ఇండియా రాణిగా రష్మిక హవా

నేషనల్ క్రష్ రష్మిక మంధాన ప్రస్తుతం తన కెరీర్‌లో అగ్రస్థానంలో కొనసాగుతోంది. వ్యక్తిగత జీవితంపై ఎన్ని ఊహాగానాలు వచ్చినా, సినిమాల విషయంలో మాత్రం ఆమె ఎక్కడా తగ్గే ప్రసక్తే లేదని తన వరుస ప్రాజెక్టులతో క్లారిటీ ఇస్తుంది. సాధారణంగా హీరోయిన్లు పెళ్లి తర్వాత కెరీర్ వేగం తగ్గించుకుంటారు. కానీ రష్మిక మాత్రం అందుకు పూర్తి భిన్నంగా ముందుకు దూసుకెళ్తోంది. ప్రస్తుతం రష్మిక చేతిలో ఉన్న ప్రాజెక్టులు చూస్తే, రాబోయే రెండేళ్లు బాక్సాఫీస్ వద్ద ఆమె ఆధిపత్యం కొనసాగడం ఖాయంగా కనిపిస్తోంది. ముఖ్యంగా పాన్ ఇండియా స్థాయిలో ఆమె క్రేజ్ గణనీయంగా పెరిగింది. ఇప్పటికే పుష్ప3లో శ్రీవల్లి పాత్రతో మళ్లీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. సుకుమార్ దర్శకత్వంలో, అల్లు అర్జున్ హీరోగా తెరకె



క్కుతున్న ఈ సినిమా మీద భారీ అంచనాలు నెలకొన్నాయి.అంతేకాదు, అల్లు అర్జున్- అట్లీ కాంబినేషన్‌లో రూపొందనున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో కూడా రష్మిక పేరు వినిపిస్తోంది. ఈ ప్రాజెక్ట్ కన్ఫర్మ్ అయితే ఐకాన్ స్టార్‌తో ఆమెకు హ్యాట్రిక్ మూవీ అవుతుంది. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లో కూడా రష్మిక జోరు తగ్గడం లేదు. యానిమల్ సినిమాతో సంచలన విజయాన్ని అందుకున్న ఆమె, దాని సీక్వెల్ యానిమల్ పార్క్‌లో మరోసారి గీతాంజలి పాత్రలో కనిపించనుంది. ఇందులో రణ్‌బీర్ కపూర్‌తో కలిసి ఆమె నటనపై అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇక 'కాక్టెయిల్ 2' వంటి ప్రాజెక్టులతో హిందీ ప్రేక్షకులను మరోసారి అలరించేందుకు సిద్ధమవుతోంది.గ్లామర్ పాత్రలకు మాత్రమే పరిమితం ముందుకు వస్తోంది.

### అక్షయ్ ఖన్నాకు ప్రశాంత్ వర్మ బర్త్‌డే విషెస్.. త్వరలోనే 'మహాకాళి' అప్‌డేట్



ధురంధర్ స్టార్, బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా కేవలం తన నటనతోనే మాట్లాడతారని, ఆయనతో కలిసి పనిచేయడం తనకు దక్కిన గౌరవమని ప్రశాంత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా ప్రశాంత్ వర్మ ప్రత్యేక పోస్ట్‌ను పంచుకున్నాడు.నిజమైన టాలెంట్‌కు అరుపులు అవసరం లేదని నిరూపించే నటుడు అక్షయ్ ఖన్నా. ఆయన స్క్రీన్ ప్రెజెన్స్, పెర్ఫార్మెన్స్ ఎప్పుడూ ఒక ప్రత్యేకమైన క్లాస్‌ను చాటుతాయి అని ప్రశాంత్ వర్మ కొనియాడారు. అలాగే ప్రశాంత్ వర్మ తన సినిమాటిక్ యూనివర్స్ భాగంగా వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న హింట్ ఇచ్చాడు.

# 'పెద్ది' గ్లింప్స్‌పై ట్రోల్స్..

## కాపీ ఆరోపణలకు మెగా ఫ్యాన్స్ కౌంటర్




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా చిత్రం పెద్ది ప్రస్తుతం టాక్ ఆఫ్ ది టాలీవుడ్‌గా మారింది. చాలా కాలంగా షూటింగ్‌లో ఉన్న ఈ సినిమా చివరి దశకు చేరుకోగా, సమ్మర్ కానుకగా ఏప్రిల్ 30న విడుదలకు సిద్ధమవుతోంది. రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన 'పెద్ది పెహల్వాన్' గ్లింప్స్‌కు ప్రేక్షకుల నుంచి భారీ స్పందన లభిస్తోంది. సోషల్ మీడియాలో ఈ వీడియో ట్రెండింగ్‌లో కొనసాగుతూ అభిమానులను ఆకట్టుకుంటోంది. 44 సెకన్ల నిడివి గల ఈ గ్లింప్స్‌లో చరణ్‌ను కుస్తీ యోధుడిగా చూపించిన తీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కండలు తిరిగిన లుక్, మైదానంలో కుస్తీ పట్టు సన్నివేశాలు, చివర్లో గదతో చేసిన విన్యాసాలు ఫ్యాన్స్‌ను ఫిదా చేస్తున్నాయి.అయితే ఇదే సమయంలో ఈ గ్లింప్స్‌పై కొన్ని వర్గాల నుంచి విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా పహిల్వాన్ మరియు సుల్తాన్ సినిమాలను పోలి ఉందంటూ నెటిజన్లు ట్రోలింగ్ చేస్తున్నారు. కుస్తీ నేపథ్యంలోని కొన్ని షాట్లు 'పహిల్వాన్' టీజర్‌ను గుర్తు చేస్తున్నాయని, అందుకే ఇది కాపీ లేదా ఫ్రీమేక్ అంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఆరోపణలకు మెగా అభిమానులు గట్టిగా కౌంటర్ ఇస్తున్నారు. కుస్తీ అనే ఆట ఎక్కడైనా ఇసుకలోనే ఆడతారని, అందువల్ల కొన్ని విజువల్స్ ఒకేలా కనిపించడం సహజమని చెబుతున్నారు. చిన్న గ్లింప్స్ ఆధారంగా సినిమా కథను అంచనా వేయడం సరికాదని, పూర్తి సినిమా వచ్చిన తర్వాతే పోలికలు చెప్పాలని సూచిస్తున్నారు.నిజానికి 'పెద్ది' సినిమా కేవలం కుస్తీ నేపథ్యంలో మాత్ర మే కాకుండా మల్టీ స్పోర్ట్స్ జానర్‌లో రూపొందుతోందని సమాచారం. ఉత్తరాంధ్ర బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో క్రికెట్‌తో పాటు ఇతర క్రీడలు కూడా కీలకంగా ఉంటాయని టాక్. ఇప్పటికే విడుదలైన ఇతర ప్రమోషనల్ కంటెంట్‌లో రామ్ చరణ్ క్రికెటర్‌గా కనిపించగా, ఇప్పుడు కుస్తీ యోధుడిగా కొత్త కోణంలో దర్శనమిచ్చారు.

# బరిలోకి వరుణ్ తేజ్.. మలయాళం కాదు, తెలుగులో చేసి చూపిస్తానన్న డైరెక్టర్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా, ఆయన సోదరి నిహారిక కొణిదెల నిర్మాణంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'బరి' శనివారం ఘనంగా ప్రారంభమైంది. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ పతాకంపై రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌కు యువ దర్శకుడు యదు వంశీ దర్శక త్వం వహిస్తున్నారు. పూజా కార్యక్రమాలు మార్చి 28న అట్టహాసంగా నిర్వహించగా, ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరై చిత్ర యూనిట్‌ను ఆశీర్వదించారు. ముహూర్తపు సన్నివేశానికి పవన్ కళ్యాణ్ స్వయంగా క్లాప్ కొట్టడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా వరుణ్ తేజ్ భావోద్వే గానికి లోనవుతూ, తన బిజీ షెడ్యూల్ మధ్య కూడా పవన్ కళ్యాణ్ హాజరై ఆశీర్వదించడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు.మెగా ఫ్యామిలీ



మొత్తం ఒకే వేదికపై కనిపించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన ప్రెస్ మీట్‌లో దర్శకుడు యదు వంశీ చేసిన వ్యాఖ్యలు ఇండస్ట్రీలో చర్చనీయాంశమయ్యాయి. స్పోర్ట్స్ డ్రామాలు, వాస్తవిక కథలు అంటే మలయాళ సినిమాల వైపు చూస్తారనే అభిప్రాయం ఉందని, తెలుగు చిత్ర పరిశ్రమలో కూడా గొప్ప కంటెంట్ ఉందని, మన సంస్కృతి, మన విలువలను ప్రతిబింబించేలా సినిమాలు తెరకెక్కించగల సామర్థ్యం తమకుందని ఆయన స్పష్టం చేశారు. గతంలో కొత్త కాన్సెప్ట్‌లతో తెలుగు సినిమాలు సక్సెస్ సాధించిన ఉదాహరణలు ఉన్నాయని గుర్తుచేస్తూ, 'బరి'తో ప్రేక్షకులను కొత్త అనుభూతి కలిగించే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు.కంటెంట్ బలంగా ఉంటే ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 'కమిటీ కుర్రోళ్లు' చిత్రంతో గుర్తింపు పొందిన యదు వంశీ, మొదటి సినిమాతోనే మంచి పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు వరుణ్ తేజ్‌తో కలిసి రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా 'బరి'ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో వరుణ్ తేజ్ వాలీబాల్ ప్లేయర్ పాత్రలో కనిపించనుండటం విశేషం. సంక్రాంతి 2027 కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. వరుణ్ తేజ్ -- నిహారిక కొణిదెల -- యదు వంశీ అంచనాలు నెలకొన్నాయి.

# షాక్ ఇచ్చిన రిషబ్ శెట్టి .. హోంబలే ఫిల్మ్స్ సహా సన్నిహితులని అన్‌ఫాలో



దక్షిణాది సినీ పరిశ్రమలో సోషల్ మీడియా ప్రభావం ఎలా ఉంటుందో మరోసారి రుజువైంది. రిషబ్ శెట్టి చేసిన పని ఇప్పుడు టాలీవుడ్, సాండల్‌వుడ్ ఇండస్ట్రీల్లో హాట్ టాపిక్‌గా మారింది. తనకు బ్రేక్ ఇచ్చిన నిర్మాణ సంస్థతో పాటు అత్యంత సన్నిహితులను కూడా సోషల్ మీడియాలో అన్‌ఫాలో చేయడం సంచలనంగా మారింది. ప్రత్యేకంగా 'కేజీఎఫ్', 'సలార్', 'కాంతార' వంటి భారీ చిత్రాలను నిర్మించిన హోంబలే ఫిల్మ్స్ అధికారిక ఖాతాను రిషబ్ శెట్టి అన్‌ఫాలో చేయడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే ఆ సంస్థ అధినేత విజయ్ కిరగందూర్ వ్యక్తిగత ఖాతాను మాత్రం ఇంకా ఫాలో అవుతుండటం గమనా ర్హం. దీంతో సమస్య సంస్థతోనా లేక నిర్వహ ణతోనా? అనే సందేహాలు వ్యక్తమవు తున్నాయి. ఇది మాత్రమే కాదు, కన్నడ ఇండస్ట్రీలో తనకు అత్యంత సన్నిహితుడైన రాజ్ బి. శెట్టిను కూడా రిషబ్ అన్‌ఫాలో చేయడం మరింత చర్చనీ యాంశమైంది. వీరిద్దరూ కలిసి ఎదిగిన స్నేహితులు కావడంతో ఈ పరిణామం ఇండస్ట్రీ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది.

# రాజాసాబ్' తర్వాత మారుతి న్యూ జర్నీ.. ఈ సారి ఏ హీరోతో తెలుసా

టాలీవుడ్ యంగ్ డైరెక్టర్స్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మారుతి ఇటీవల చేసిన రాజా సాబ్ సినిమాతో ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయాడు. ప్రభాస్ వంటి స్టార్ హీరోతో చేసిన ఈ హారర్ ఫ్యాంటసీ చిత్రం భారీ అంచనాల మధ్య విడుదలైనప్పటికీ, ప్రేక్షకులను నిరాశపరిచింది. సినిమా విడుదలకు ముందు వింటేజ్ లుక్‌లో ప్రభాస్, కామెడీ ట్రాక్, ముగ్గురు హీరోయిన్స్ వంటి అంశాలతో మంచి హైప్ క్రియేట్ అయ్యింది. అయితే థియేటర్లలోకి వచ్చిన తర్వాత కథ, విజువల్ ఎఫెక్ట్స్ (వీఎఫ్ఎక్స్)పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఓటీటీ రిలీజ్ తర్వాత కూడా ఈ సినిమాపై నెగటివ్ టాక్ కొనసాగింది.ఈ నేపథ్యంలో కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్న మారుతి తాజాగా తన తదుపరి ప్రాజెక్ట్‌పై అప్డేట్ ఇచ్చాడు. తన కొత్త సినిమా స్క్రిప్ట్ ప్రస్తుతం చివరి దశలో ఉందని, ఈ ప్రాజెక్ట్‌కు శ్రీరాముడి ఆశీస్సులు ఉన్నాయని ఆయన పేర్కొన్నాడు.ఇదిలా ఉండగా, మారుతి



తదుపరి సినిమాకు 'హ్యాపీ పొంగల్' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా, తనకు సొంతమైన కామెడీ శైలిలో తెరకెక్కించనున్నట్లు టాక్ వినిపిస్తోంది.
ఈ సినిమాలో మెగా హీరో వైష్ణవ్ తేజ్ హీరోగా నటించే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు అధికారిక ప్రకటన రానప్పటికీ, ఈ కాంబినేషన్‌పై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. 'రాజాసాబ్' ఫలితం తర్వాత మారుతి మరింత జాగ్రత్తగా స్క్రిప్ట్‌పై పని చేస్తున్నట్లు కనిపిస్తోంది. తన తదుపరి సినిమాతో మళ్లీ హిట్ ట్రాక్‌లోకి రావాలని ఈ దర్శకుడు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567